# ఏలూరు జిల్లా జనసేన అధ్యక్షులుగా ముత్తంశెట్టి కృష్ణారావు?

**విజయవాడ/ఏలూరు జిల్లా,నవంబర్ 19 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణాజిల్లాలో కీలకమైన నియోజకవర్గం, ఏలూరు జిల్లాలో ప్రాదినత కలిగిన నూజివీడు నియోజకవర్గానికి చెందిన ముత్తంశెట్టి కృష్ణారావు ఏలూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుగా నియమితులు అయ్యే అవకాశం ఉంది.. గతంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యాలయం కోఆర్డినేటర్ గా పార్టీకి విశిష్ట సేవలు అందించిన ముత్తంశెట్టి కృష్ణారావు గడిచిన కొంత కాలం గా హైదరాబాదులో నోవా 650 పడకల ఆస్పత్రి మరియు నోవా మెడికల్ కాలేజీ ని స్థాపించి రోగులకు సేవలందిస్తున్నారు...ఆంధ్ర తెలంగాణ కర్ణాటక తదితర రాష్ట్రాలలో నోవా విద్యాసంస్థలను స్థాపించి విజయవంతంగా ముందుకు వెళ్తున్న విద్యావేత్త ముత్తంశెట్టి కృష్ణారావు నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన ముత్తంశెట్టి కృష్ణారావు చిరంజీవి కుటుంబానికి అత్యంత సహితులుగా ఉండటంతో గతంలో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ ద్వారా రాజకీయ రంగం ప్రవేశం చేసి వారి శ్రీమతి ముత్తంశెట్టి విజయలక్ష్మి తో నూజివీడు నియోజకవర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ తరఫున శాసనసభ అభ్యర్థిగా పోటీ చేయించినారు...తదుపరి ముత్తంశెట్టి విజయనిర్మల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ గా కూడా సేవలందించారు... నేడు ముత్తంశెట్టి కృష్ణారావు రాజకీయంగా యాక్టివ్ అయ్యి ఏలూరు జిల్లా జనసేన అధ్యక్షుడిగా ప్రయత్నం చేస్తున్నారన్న వార్త ఏలూరు జిల్లా రాజకీయాల్లో చర్చకు దారితీస్తుంది.. ఏలూరు జిల్లాలో ఉన్న 7 నియోజకవర్గంలో ఉన్న రాజకీయ నాయకులు, తన విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు, సామాజిక ఉద్యమకారులు, సంఘ సేవకులు ముత్తంశెట్టి రాకని స్వాగతిస్తున్నారు... త్వరలో ఏలూరు జిల్లా జనసేన అధ్యక్షుడుగా ముత్తంశెట్టి కృష్ణారావు బాధ్యతలు స్వీకరించవచ్చు అని తెలియ వస్తుంది.. దీపావళి పర్వదినాన జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ని , నూజివీడు నియోజకవర్గ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథిని, ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ని హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి తన ఆకాంక్షని కోరికని వారికి తెలియజేసినారు అన్న విషయం తెలియవస్తుంది... ఆర్థిక బలం , అంగ బలం కలిగిన ముత్తంశెట్టి కృష్ణారావు ఏలూరు జిల్లా జనసేన అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరిస్తే జనసేనకు తిరుగు ఉండదని నూజివీడు నియోజకవర్గం ప్రజలు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు..



## దుర్గమ్మ ను కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ

● అమ్మవారికి బంగారు ఆభరణాలు కానుకగా అందచేత

**విజయవాడ పశ్చిమ/గన్నవరం,నవంబర్ 19 (వార్తాప్రభ) :** బెజవాడ దుర్గమ్మకు గన్నవరం నియోజకవర్గం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు బంగారు కానుకలు సమర్పించారు. సోమవారం సాయంత్రం ఇంద్రకీలాద్రి పై వేంచేసి ఉన్న అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులకు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వచనం అందచేసి అమ్మవారి చిత్ర పటం శేష వస్త్రం , ప్రసాదాలు అందజేశారు . ఈ సందర్భంగా దుర్గమ్మ కు కానుకగా ఎమ్మెల్యే యార్లగడ్డ 50 గ్రాముల బంగారు ఐదు వరుసల చంద్రాల హారం , 8 గ్రాముల బంగారు లక్ష్మి లాకెట్ తో కలిపిన దండ , రెండు పట్టు చీరలను ను సమర్పించారు. ఆలయ డిప్యూటీ ఈవో రత్న రాజు కు వీటిని అందచేశారు.



## డిసెంబర్ నుంచి సెట్స్ పైకి వెళ్లనున్న సెటిల్ మెంట్ చిత్రం

● చిత్ర దర్శకుడు శ్రీనివాస యాదవ్ వెల్లడి



**తెనాలి,నవంబర్ 19 (వార్తాప్రభ) :** నిబద్ధత గల జర్నలిస్ట్ కథతో విన్నూత్న అంశాలతో తెరకెక్కనున్న సెటిల్ మెంట్ చిత్రం డిసెంబర్ నెల నుంచి సెట్స్ పైకి వెళుతుందని చిత్ర దర్శకుడు అచ్చన శ్రీనివాస యాదవ్ తెలిపారు. ఓ ప్రైవేటు కార్యక్రమానికి మంగళవారం తెనాలి విచ్చేసిన ఆయన పాత్రికేయులతో తన చిత్రానికి సంబంధించిన పలు విషయాలు వెల్లడించారు. ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'చిలక్కొట్టుడు'తో అసిస్టెంట్ డైరెక్టర్ గా కెరీర్ ప్రారంభించిన శ్రీనివాస యాదవ్ ఆ తర్వాత 13 సినిమాలకు వివిధ దర్శకుల దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా, కో-డైరెక్టర్ గా పనిచేసి, 'ఫ్రెండ్స్ కాలనీ'తో దర్శకుడిగా మారారు. కొద్ది కాలంగా సినిమాలను పక్కన పెట్టి బుల్లితెర పై సీరియల్స్ కు క్రియేటివ్ హెడ్, కొన్ని పాపులర్ బ్రాండ్లకు యాడ్ ఫిల్మ్ మేకర్ గా పని చేశారు. తాజాగా 'సెటిల్ మెంట్' పేరుతో పూర్తి, కమర్షియల్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ తో ఓ భారీ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. వివరాలు ఆయన మాటల్లోనే. నేను కొద్ది సంవత్సరాలుగా టీవీ సీరియల్స్, ప్రముఖ బ్రాండ్ కోసం యాడ్ ఫిల్మ్ లను తీస్తున్నాను. కానీ సినిమా మాత్రం నాలోంచి దూరం కాలేదు. మంచి కథను సిద్ధం చేసుకున్నాను. జర్నలిస్ట్ జీవితం నేపథ్యంలో సాగే కథను తీసుకుని.. మళ్ళీ మెగా ఫోన్ పట్టి డిసెంబర్ లో సెట్స్ పైకి వెళుతున్నాను. సెటిల్ మెంట్ అనే టైటిల్ కి, జర్నలిస్టులకి ముడిపెట్టి.ఎవర్నో కించపరుస్తున్నానని అనుకోకండి. జర్నలిస్ట్ లపై నాకు గౌరవం వుంది. నా కెరీర్ కూడా జర్నలిస్టుగానే మొదలైంది. నిజమైన జర్నలిజానికి కట్టుబడిన జర్నలిస్ట్ పెన్ను గన్ను కన్నా ఎంత పవర్ ఫుల్ గా ఉంటుందో ఈ చిత్రం లో చూపించబోతున్నాను. ఈ సినిమాని ఎస్వీ ఎన్ ఫిలిం ఫ్యాక్టరీ అని ముంబాయి బేస్ట్ ప్రొడక్షన్ హౌస్ నిర్మిస్తోంది. మొదట చిన్న సినిమాగా అనుకున్నాం కానీ మా నిర్మాతలకు కథ బాగా నచ్చడంతో భారీ బడ్జెట్ కేటాయించి పాన్ ఇండియా స్థాయిలో సినిమా వుండాలని కోరడం తో బడ్జెట్ ననుసరించి కథను విస్తరించడం వంటి కొన్ని మార్పులవల్ల సెట్స్ పైకి వెళ్ళడం కొంత సమయం పట్టింది. హీరోగా కన్నడంలో వరుసగా మూడు సూపర్ హిట్లు ఇచ్చిన వివేక్ హీరోగా చేస్తున్నాడు. సాంగ్స్ కూడా రికార్డింగ్ పూర్తయ్యింది. సంగీత దర్శకుడు వెంకట్ అద్భుతమైన ట్యూన్స్ ఇచ్చాడు. అలాగే స్క్రీన్ ప్లే, మాటలు శేషభట్టర్ వేంకట రమణ రాశారు. మాటలు తూటాల్లా ఉంటాయి. హైదరాబాద్, బెంగుళూరుల్లో షెడ్యూల్స్ జరుగుతాయి. ఇక నుంచి నేను సంవత్సరానికి రెండు సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను.

## ఉద్యాన పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



**చాట్రాయి,నవంబర్ 19 (వార్తాప్రభ) :** ఉద్యాన పంటల సాగులో నిపుణుల సలహాలను, సూచనలను అనుసరించి మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి మంచి దిగుబడులు సాధించాలని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు రైతులకు సూచించారు. మంగళ వారం మధ్యాహ్నం చాట్రాయి మండలం, చనుబండ గ్రామ రైతు సేవా కేంద్రం వద్ద చాట్రాయి మండల ఉద్యానాధికారిణి హేమ, గోద్రెజ్ నర్సరీ అధికారుల ఆధ్వర్యంలో పామాయిల్ తోటల మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో HO హేమ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలు త్రికోణంగా కాకుండా చతు రస్రంగా వేసుకుని అంతర పంటలు కూడా సాగు చేసుకుని అధిక ఆదాయాన్ని పొందవచ్చన్నారు.గోద్రెజ్ నర్సరీ అధికారులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కలు రైతులకు ఉచితంగా ఇస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో VHA సాగర్, ఉద్యాన శాఖ సిబ్బంది, చనుబండ PPC సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డిసెంబరు 1న కథారచన పోటీలు..



**కాకినాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** గోదావరి బాలోత్సవం(రాజమండ్రి), బాలమందిరం (మాధవపట్నం) సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబరు 1న బాలల కథారచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని అంగర గోపాలకృష్ణ,ముందూరి వెల్లడించారు. గోదావరి బాలోత్సవం గత రెండు ఏళ్లుగా బాలల సర్వతోముఖాభివృద్ధికి పిల్లల పండుగ నిర్వహించి 32అంశాల్లో పోటీలు ద్వారా వారిలో సృజనాత్మకత వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఎంపికైన వంద ఉత్తమ కథలు పుస్తక రూపంలో విడుదల చేస్తామని తెలిపారు. స్వీయ రచనకు హామీ పత్రం ఇవ్వాలని, న్యాయ నిర్ణేతలతో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. రాజమండ్రి ఎస్.కె.వి.టి. ఇంగ్లీషు మీడియం స్కూలులో డిసెంబరు 1వ తేదీ ఆదివారం జరిగే పోటీల్లో ఔత్సాహిక బాలలు పాల్గొనాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ టాయిలెట్ దినోత్సవ సన్మానాలు

**విస్సన్నపేట,నవంబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మారెళ్ళ రాములు మేసుపాం ప్రకాష్ రావు లకు పట్టు శాలువాలతో సుగంధ పరిమళాలు వెదజల్లే పుష్పాల దండలతో సన్మానించారు. ఎంపీడీవో చిన్న రత్నాలు ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ స్వాతి సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు



## గోపీమూర్తిని గెలుపుకోసం కాంట్రాక్టు లెక్చరర్స్ సంఘ నాయకులు విస్తృత ప్రచారం

**జగ్గంపేట,నవంబర్ 19 (వార్తాప్రభ) :** ఉభయగోదావరిజిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా గోపీమూర్తిని గెలిపించాలని కోరుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గొర్ల మాణిక్యం,కె.శేషగిరి, వై.జాన్ బాబు,జి.ప్రశాంతి తదితర రాష్ట్ర నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం స్థానిక జగ్గంపేట ప్రభుత్వ జూనియర్,ఐటిఐ కాలేజీ అధ్యాపకుల్ని కలిసి కరపత్రాలు పంచారు.ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాణిక్యం మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నీతికీ,నిజాయితీకీ మారుపేరని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి గోపీమూర్తిని గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఉపాధ్యాయుల పై ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అమర్ కళ్యాణ్, రామకృష్ణ, మూర్తి,రాము, శ్రీనివాసరావు, రాంబాబు,యేసురాణి,శివ రామకృష్ణ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సమాచారం అడిగిన సమాచార హక్కు చట్ట న్యాయ పోరాట కార్యదర్శి



**విస్సన్నపేట,నవంబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వెలుగు శాఖ కార్యకలాపాలను ఉద్యోగుల వివరాలు వివోల తొలగింపు శ్రీనిధి రుణాల డాక్యుమెంట్ చార్జీలు సీసీ కెమెరాలు పనితీరు, చేయూత మహిళా స్టోర్ లాభనష్టాలు జీతభత్యాలు తదితరాల సమాచారం కొరకు సమాచార హక్కు చట్ట పోరాట సమన్వయ కమిటీ కార్యదర్శి ఎన్ సూరిబాబు ఎంపీడీవో చిన్న రాట్నాలకు ఫిర్యాదు చేశారు. విధుల నుండి తొలగించిన వివో లకు తగు న్యాయం చేయాలని ఎంపీడీవోకు సూరిబాబు విజ్ఞప్తి చేశారు.

## నూజివీడు గ్రామీణ మండల మరియు బూత్ కమిటీ కార్యశాల సమావేశం

**నూజివీడు,నవంబర్ 19 (వార్తాప్రభ) :** ఈ రోజు "సంస్థాగత నిర్మాణం కొరకు రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం,నూజివీడు గ్రామీణ మండల మరియు బూత్ కమిటీ కార్యశాల" సమావేశం ఏలూరు జిల్లా నూజివీడు మండలం బిజెపి ఆఫీస్ నందు మండల పార్టీ అధ్యక్షులు గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల రిటర్నింగ్ అధికారిగా వై ఎస్ దొరై , AROలు జాస్తి నాగేశ్వరరావు , గోగినేని వెంకట శశిరేఖ , హాజరయ్యారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు నెక్కలపు క్రిష్ణారావు ,మండల ఎస్.టి మోర్చా మరియు సోషల్ మీడియా అధ్యక్షులు ధరవటు శంకరం, ఎస్సీ మోర్చ నాయకులు టి. ఏలిశా ,కుంపటి రంగరావు , ఓబిసి యువ నాయకులు మరేడు శ్రీకాంత్ , పిల్లగాని తిరుపతి రావు,బెజవాడ ఆనంద కుమార స్వామి , మొలగానీ రామాంజనేయులు గొల్లపల్లిసునీత ,మండల సభ్యత్వం ప్రముఖ బొబ్బిలి కనక మహాలక్ష్మి ,వేదాంతం రాధిక ,బర్మ రవి , దోసకాయ సురేష్ బాబు మరియు కార్యకర్తలు,నాయకులు క్రియాశీల సభ్యత్వం పొందిన సభ్యులు హాజరై వారికి సభ్యత్వం నమోదు కార్యక్రమలో ఎదురైన చేదుఅనుభవాలు,ముఖ్యంగా జిల్లా/రాష్ట్ర పార్టీ ఉన్నత పదవులు నిర్వహించిన/నిర్వహిస్తున్న వారు సభ్యత్వం నమోదు కార్యక్రమం లో భాగంగా అవలంబించిన పద్ధతుల పట్ల నిరసన తెలిపారు. ఈ కార్యాశాలలో మండల కమిటీ ఎలా ఏర్పాటు చేసుకోవాలి, బూత్ కమిటీలు ఏర్పాటు గురించి మరియు గ్రామాల వారీగా కమిటీలు నిర్వహణ మరియు పార్టీని గ్రామస్థాయి నుంచి ఎలా బలోపేతం చేయాలో రీతన్నింగ్ ఆఫీసర్ అనుభవంతో పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది మరియు కార్యకర్తలు నాయకులు అడిగిన సందేహాలకు మండల అధ్యక్షులు వివరించడం జరిగింది.



## బాలోత్సవంలో కుమార్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**నూజివీడు,నవంబర్ 19 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా నంబూరు వివిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో, అమరావతిలో ఈనెల 15, 16, 17 తేదీల్లో జరిగిన బాలోత్సవంలో నూజివీడు కుమార్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి, పలు అంశాల్లో రాణించారు. ఈ సందర్భంగా కుమార్ విద్యా సంస్థల అధినేత పిన్నమనేని వెంకట్ కుమార్ మాట్లాడుతూ బాలోత్సవంలో జరిగిన వివిధ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో అత్యంత ప్రతిభ చూపి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించడంతో పాటు పలు ప్రోత్సాహక బహుమతులు కూడా అందుకున్నట్లు తెలిపారు. సీనియర్స్ విభాగంలో లేఖా రచన, కథా విశ్లేషణలో ప్రథమ స్థానం, తెలుగులో మాట్లాడడం విభాగాల్లో ప్రథమ స్థానంతో పాటు తృతీయ స్థానం సాధించారన్నారు. అదేవిధంగా పోస్టర్ ప్రజెంటేషన్, కాగితపు చేతి పనులు విభాగాల్లో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. జూనియర్స్ విభాగంలో లేఖా రచన, కథా విశ్లేషణ విభాగాల్లో ప్రథమ స్థానం, కథా రచనలో ద్వితీయ స్థానం, తెలుగులో మాట్లాడడంలో తృతీయ స్థానం, కార్టూన్ గీయడంలో తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా సబ్ జూనియర్స్ విభాగంలో విభాగంలో ద్వితీయ స్థానం, లేఖా రచనలో తృతీయ స్థానం సాధించారన్నారు. అదేవిధంగా మరో 13 మంది విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో 250 పాఠశాలల నుండి సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు ఎన్ సి సి, పలు క్రీడాంశాల్లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల వైస్ చైర్మన్ పిన్నమనేని సంధ్య కుమారి, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## 26న ఢిల్లీ వెళ్తున్న చి. తాడిబోయిన శ్రీలక్ష్మికి యాదవ నేతల అభినందన

**గుంటూరు,నవంబర్ 19 (వార్తాప్రభ) :** ఈనెల 26వ తారీఖున ఢిల్లీ వెళ్తున్న సందర్భంగా చి. తాడిబోయిన శ్రీలక్ష్మిని యాదవ సంఘం పెద్దలు తాళ్ల వెంకటేష్, తాడిబోయిన సంపత్, గుంటూరు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు తాళ్ల నాగరాజు, టౌన్ అధ్యక్షులు కొండేపు శేఖర్, దాసరి శివకుమార్ తదితర యాదవ సంఘం పెద్దలు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈనెల 26వ తారీకు ఢిల్లీలో జరిగే జాతీయ బాలల హక్కులు సెమినార్ లో ప్రసంగించడానికి ప్రత్యేకంగా ఆహ్వానం రావడం జరిగిందనీ, ఆ సమావేశంలో బాల్యవివాహాలు, బాలల హక్కులు వాటి మీద మాట్లాడటానికి ఢిల్లీ వెళ్ళడం జరుగుతుందని తాడిబోయిన శ్రీలక్ష్మి "వార్తాప్రభ"కు తెలియజేయడం జరిగింది.



## అటవీ భూముల్లో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు - ఫారెస్ట్ రేంజర్ టి సత్యనారాయణ



**ఏలూరు జిల్లా/నూజివీడు,నవంబర్ 19 (వార్తాప్రభ) :** నూజివీడు సబ్ డివిజన్ పరిధి లోని అటవీ భూముల్లో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని నూజివీడు ఫారెస్ట్ రేంజర్ టి సత్యనారాయణ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ భూముల్లో ఆక్రమణలు, అనుమతులు లేకుండా బోర్లు వేయడం, గ్రావెల్ తోలడం, చెట్లు నరకడం నేరంగా పరిగణించడంతోపాటు పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అటవీ భూములను ఆక్రమించుకుని కొత్తగా మొక్కలు వేసినా నరంగా పరిగణిస్తామన్నారు. అటవీ భూముల్లో అక్రమంగా తవ్వకాలు చేస్తున్న జెసిబి, ట్రాక్టర్లు, లారీలను స్వాధీనం చేసుకుని, పలువురుపై కేసులు నమోదు చేశామన్నారు. అడవి భూములను కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు, అడవి భూముల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సత్యనారాయణ తెలిపారు. సీజ్ చేసిన ఏడు వాహనాలు ద్వారా రూ. 2,99,343/- లు, మిగతా చిన్న కేసుల ద్వారా మొత్తం రూ. 3,36,933/- ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

## కృష్ణా, గుంటూరు జిల్లాల డిసిసిబి లలో జరిగిన అవినీతిపై విచారణ చేయించండి

● నేను బ్యాంక్ ఛైర్మెన్ గా పని చేసిన 13 మాసాలలో పాటు, గత ఐదేళ్లలో జరిగిన అవకతవకల పై విచారణ చేయండి ● దేశ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు ఒక బలమైన శక్తిగా ఉన్నాయి ● గన్నవరం నియోజకవర్గం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం,నవంబర్ 19 (వార్తాప్రభ) :** గత ఐదేళ్ల కాలం లో కృష్ణ జిల్లా డిసిసిబి,గుంటూరు జిల్లా డిసిసిబి లలో జరిగిన అవినీతి , అవకతవకలపై విచారణ జరిపించాలని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు . మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సహకార సంఘాల కోసం రూ.308 కోట్లు కేటాయించినందుకు గాను ధన్యవాదాలు తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలు ఒక బలమైన శక్తిగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు . గతంలో సహకార సంఘ శాఖ వేరుగా ఉన్నప్పటికీ.. ప్రస్తుతం ఆ శాఖ ను వేరొక శాఖలో విలీనం చేయడం జరిగిందని అన్నారు . శాఖ విలీనం అయ్యాక సహకార సంఘాలు నిర్వీర్యం అయినట్లు తాను భావిస్తున్నానని పేర్కొన్నారు . అవకాశాన్ని బట్టి మరల తిరిగి సహకార సంఘ శాఖను పునరుద్ధరించాలని కోరారు . ప్రతి రెండేళ్లకు ఒకసారి సహకార సంఘాల్లో ఆడిటింగ్ నిర్వహించి అవినీతి కి తావు లేకుండా చూడాలని చెప్పారు. కృష్ణాజిల్లా ఎంతోమంది మహోన్నతమైన వ్యక్తులకు జన్మనిచ్చిందని ఆయన అన్నారు . తను కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ గా 13 నెలలు పదవీకాలంలో రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. రూ.5200 కోట్ల టర్నోవర్ బ్యాంకు ను రూ.9,000 కోట్లకు తీసుకువెళ్లాలని... దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో కెడిసిసి నీ నిలిపానని అన్నారు . కేవలం డబ్బులు దండుకునేందుకు మాత్రమే బ్యాంకు సాఫ్ట్ వేర్ బానే ఉన్నా మరో కంపెనీ నుండి సాఫ్ట్ వేర్ ను కొనుగోలు చేశారని ఆరోపించారు . ఇవే కాకుండా ఎటువంటి టెండర్లు , సిఆర్డిఏ పర్మిషన్ లు లేకుండా బ్యాంకు భవనాలు నిర్మాణం చేపట్టారని , ఉద్యోగ నియామకాల్లో అవకతవకులు చేశారని , ప్రమోషన్ల ప్రక్రియలోను భారీ అవినీతి చేశారని ఆయన విమర్శలు గుప్పించారు . గత ఐదేళ్ల వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు . తాను పదవీకాలంలో ఉన్న 13 మాసాల కాలంతో పాటు గత ఐదేళ్లలో గుంటూరు జిల్లా డిసిసిబి , కృష్ణాజిల్లా డిసిసిబి లలో జరిగిన అవినీతి , అవకతవకల పై విచారణ జరిపించాలని సంబంధిత మంత్రిని కోరారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**చల్లపల్లి/అవనిగడ్డ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసిన ఇసుక మాఫియా దారులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ చల్లపల్లి యూనిట్ అధ్యక్షులు తోట సుధాకరరావు డిమాండ్ చేశారు. చల్లపల్లి మండలం నిమ్మగడ్డ వద్ద కృష్ణా నదీపాయలో నుండి ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఆర్ఐ కృష్ణమోహన్, విఆర్ఓ కిరణ్ లు అడ్డుకునేందుకు యత్నించగా వారిపై పురిటిగడ్డ సర్పంచ్ భర్త, వైకాపా నేత దుర్గారావు దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దౌర్జన్యం చేసిన ఘటనపై తహశీల్దార్ సూచన మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులపై దాడులను నిరశిస్తూ నిరసన వ్యక్తం చేశారు.నిమ్మగడ్డ, నడకుదురు ఇసుక రేవుల్లో అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇసుక మాఫియాను అడ్డుకున్న చల్లపల్లి ఆర్ఐ కృష్ణమోహన్, వీఆర్ఓ కిరణ్ లపై జరిగిన దాడికి నిరసనగా కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రూపొందించిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడికి పాల్పడడం సరైనది కాదన్నారు. దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పీవీ మాధవేంద్రరావు, పూసపాటి బ్రహ్మానందరావు, షేక్ అతావుల్లా, శాంసన్ బాబు, నందం బాబురావు, కే.రామ కోటేశ్వరరావు, బి.విజయ్ కుమార్, రాంబాబు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మనోజ్, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వీఆర్ఓలు మత్తి గోపాలకృష్ణ, గొల్లపూడి రాజేంద్రకుమార్, పెనుమూడి వెంకటేశ్వరరావు, అమలేశ్వరరావు, ఏఎస్ఓ అఖిలా పర్వీన్, ఇంచార్జి సర్వేయర్ పుష్ప, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో రంగవల్లుల పోటీలు



**విస్సన్నపేట,నవంబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా లైబ్రేరియన్ పి భాను ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ పాఠశాల హెచ్ ఎం వరలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థినిలకు రంగవల్లిల పోటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీచర్లు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య పెన్నిధి....ముఖ్యమంత్రి సహాయ నిధి



**కుత్బుల్లాపూర్ నవంబర్ 19 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 131- కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్ పేయ్ నగర్ కు చెందిన ఎస్. హర్షిణి అనే చిన్నారి(11)కి వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2.00 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును వారి కుటుంబ సభ్యులకు మంగళవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అందజేశారు. వివరాల్లోకి వెళితే... గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యతో బేబీ ఎస్.హర్షిణి (11) అనే వ్యక్తి బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2.00 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు వరం లాంటిదన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న అర్హులైన నిరుపేదలు ఈ ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలన్నారు.

## బాడెన్ పావెల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పితామహుడు!!

- క్రమశిక్షణ, నడవడికలో మార్పు కోసం నిర్మించిన నిస్వార్ధపరుడు
- సింగరేణి ఆర్జీవన్ పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**బాడెన్ పావెల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పితామహుడు అని కొనియాడారు సింగరేణి ఆర్జీవన్ పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖనిలోని బాడెన్ పావెల్ పార్కు నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ కలర్ పార్టీ శిక్షణ శిబిరం మూడు రోజుల కార్యక్రమంలో రెండవ రోజు పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. క్రమశిక్షణ, నడవడికలో మార్పు కోసం నిర్మించిన నిస్వార్ధపరుడు బాడెన్ పావెల్ అని ప్రశంసించారు. అంతటి మహానుభావుడు స్థాపించినటువంటి శిక్షణా శిబిరంలో విద్యార్థిని, విద్యార్థులు మెలకువలను నేర్చుకుని భవిష్యత్తులో గొప్పగా చెప్పుకునే విధమైన స్థాయికి ఎదగాలని, దేశభక్తిని పెంపొందించుకోవాలి అని సూచించారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, వివిధ సింగరేణి స్కూల్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత ఇందిరాగాంధీ!!

- దేశ రక్షణ కోసం "అణు" భద్రతను తీసుకువచ్చిన ధీర వనిత
- గరీబ్ హఠావో నినాదంతో సంస్కరణలను తీసుకువచ్చిన సంఘసంస్కర్త
- ఐ.ఎన్.టి.యు.సి. డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జనగాం శ్రీనివాస్ గౌడ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత ఇందిరాగాంధీ అని కొనియాడారు ఐ.ఎన్.టి.యు.సి. సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జనగాం శ్రీనివాస్ గౌడ్. ఈ మేరకు మంగళవారం గోదావరిఖనిలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.....దేశ రక్షణ కోసం "అణు" భద్రతను తీసుకువచ్చిన ధీర వనిత అని ప్రశంసించారు. గరీబ్ హఠావో నినాదంతో సంస్కరణలను తీసుకువచ్చిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. అదే విధంగా జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. జయంతి వేడుకలను ఐఎన్టియుసి నాయకులు గడ్డం కృష్ణ, ఆరగంటి కృష్ణ, వెల్తురు సత్యనారాయణ, గడ్డం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

**కూకట్ పల్లి,నవంబర్19(వార్తాప్రభ):**దేశం కోసం ప్రాణత్యాగం



చేసిన మహనీయురాలు దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి పాలనలో తనదైన ముద్ర వేసిన దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ అన్నారు.మంగళవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ గరీబీ హటావో నినాదంతో పాదయాత్ర చేసి దేశంలో గరీబ్ ఉండవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో 122 డివిజన్ అధ్యక్షుడు బాష్పాక యాదగిరి,నాగమణి,యూసుప్, యాకయ్య,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకం జ్ఞాన కారకం!!

- మనిషిలోని భావాలు, ఊహలకు అక్షర రూపమే పుస్తకం
- బుక్ రీడింగ్ హాబీలాగా మార్చుకోవాలి
- గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజ

**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**పుస్తకం జ్ఞాన కారకం అని విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజ. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. మనిషిలోని భావాలు, ఊహలకు అక్షర రూపమే పుస్తకం తెలిపారు. ప్రతి విద్యార్థి బుక్ రీడింగ్ హాబీలాగా మార్చుకోవాలి అని సూచించారు. పుస్తక పఠనం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత సైతం లభిస్తుంది అని తెలిపారు. కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ పల్లెర్ల శంకరయ్య మాట్లాడుతూ..... కళాశాలలోని గ్రంథాలయంలో విద్యార్థులకు, అధ్యాపకులకు కావాల్సిన సమాచార ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ వనరులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్లు డాక్టర్ జి సుబ్బారావు, కోఆర్డినేటర్ సవిత, డాక్టర్ అజయ్




కుమార్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సురేష్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నరేష్, సమత, జెకెసి మెంటర్ ఉషారాణి, లైబ్రరీ అసిస్టెంట్ గురుమూర్తి, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# "శేఖరా" టౌన్ ఏలుతున్నావు కదయ్యా!!

- నైట్ ప్యాంటు, టీ షర్టుతో వసూల్ పార్టీ అవతారం
- లైఫ్ టైం సభ్యత్వంతో దర్జాగా డ్యూటీ
- నేత్రం కానీ నేత్రం ఎప్పుడు పసిగడుతుందని రెండు కళ్ళతో బాధితుల ఎదురు చూపులు
- ఎక్కడ పోస్టింగు... ఎక్కడ ఉద్యోగం... ఎన్ని ఏళ్ల నుండి
- ఆఫీసర్లకు లేని కమ్యూనికేషన్ వ్యవస్థ నీదే కదా
- "హోమ్" గ్రౌండ్ కాకున్నా సిక్సర్లు, ఫోర్లు కొడుతున్న "గార్డ్"
- ఇదేందయ్యా ఇది... ఇతని యవ్వారం ఎక్కడ చూడలేదు అయ్యా

**పెద్దపల్లి : నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** "శేఖర" టౌన్ ఏలుతున్నావు కదయ్యా అని మీడియా కోడై కూస్తున్నది. జిల్లా పరిధిలోని ఒకానొక టౌన్ లో లైఫ్ టైం సభ్యత్వం తీసుకున్నాడు ఏమో కానీ మొత్తానికి దర్జాగా డ్యూటీ కొనసాగిస్తున్నాడు. ఎక్కడ పోస్టింగు... ఎక్కడ ఉద్యోగం... ఎన్ని ఏళ్ల నుండి అనే ప్రశ్న ఆ శాఖలోని ఉద్యోగులకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా నిలుస్తున్నదట. నైట్ ప్యాంటు, టీ షర్టు బూట్లతో వసూల్ పార్టీ అవతారం ఎత్తిన శేఖర లీలలు చూడడానికి రెండు కళ్ళు సరిపోవడంలేదు స్వామి అని బాధ్యత సంఘాలు మొరపెట్టుకుంటున్నాయి. మస్టర్ పడి బయటకి వెళ్ళాడు అంటే హోమ్" గ్రౌండ్ కాకున్నా సిక్సర్లు, ఫోర్లు కొడుతున్న "గార్డ్" లా అడుగులేస్తూ కాదు కాదు పరిగెడుతూ పంచామృతాలు పట్టుకొస్తాడట. ఇదేందయ్యా ఇది... ఇతని యవ్వారం ఎక్కడ చూడలేదు అయ్యా అని, అతని పాప ఎప్పుడు పండుద్దయ్య అని నేత్రం కానీ నేత్రం ఎప్పుడు పసిగడుతుంది అని తమ రెండు కళ్ళతో ఎదురుచూస్తున్నారట.




## పారిశ్రామిక వాడలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ నవంబర్ 19 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దూలపల్లి పారిశ్రామిక వాడకు చెందిన దూలపల్లి ఇండస్ట్రియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (దివ) సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి జీడిమెట్ల - దూలపల్లి పారిశ్రామికవాడ ప్రధాన రోడ్డు నిర్మాణంతో పాటు అప్రోచ్ రోడ్లను నిర్మించాలని, అదేవిధంగా ఇండస్ట్రియల్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక వాడ తర్వాత అతి పెద్దదైన దూలపల్లి పారిశ్రామికవాడ కు నిత్యం వేలాది వాహనాలు పరిశ్రమల్లో తయారుచేసిన ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని సమకూర్చి పెడుతున్నా ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పారిశ్రామిక వాడల అభివృద్ధిని విస్మరించిందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు జీడిమెట్ల - దూలపల్లి ప్రధాన రహదారిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లయితే పారిశ్రామికవేత్తలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు ఈ ప్రాంతం గుండా దూలపల్లి, కొంపల్లి ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారికి సైతం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పరిశ్రమలను ప్రభుత్వాలు కేవలం పరిశ్రమల మాదిరిగా చూడకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కల్పతరువుగా, ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చే ఇంధనంగా భావించి పారిశ్రామిక వాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్ల కాలంలో పారిశ్రామిక వాడలను వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడంతో పాటు నూతన పారిశ్రామిక వాడలను నిర్మించి నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేశారు. ఇక దూలపల్లి పారిశ్రామిక వాడలోని రోడ్ల నిర్మాణంతో పాటు వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణం, మౌలిక వసతులైన త్రాగునీటి సౌకర్యం, పార్కుల అభివృద్ధికి తాను శాయశక్తుల కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి సాంబశివరావు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి వెంకటేశ్వర్ రావు, సంక్షేమ సంఘం సభ్యులు ఇక్బాల్, శివ సుందర్, శశికాంత్, మేఘనాధ్ రెడ్డి, మూర్తి, శంకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు పత్తి అమ్మి రైతులు మోసపోకండి

**12 శాతం వచ్చేలా పత్తిని ఆరబెట్టండి**
**సిసిఐ కేంద్రంలో పత్తిని రైతులు అమ్ముకోండి- ఏవో నర్మద**

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** దళారుల చేతిలో పత్తి పండించిన రైతులు అమ్ముకొని మోసపోకండి అని 12 శాతం వచ్చేలా పత్తిని ఆరబెట్టాలని సిసిఐ కేంద్రంలోనే పత్తిని రైతులు అమ్ముకొండని ఏవో నర్మదా ఒక ప్రకటనలో తెలిపారు రైతులు పండించిన పత్తి ని మండలంలోని ఉన్న జిన్నింగ్ మిల్లు కు సీసీఐ ద్వారా అమ్ముకొని నష్టం జరగకుండా చూసుకోవాలని రైతులు దళారులకు అమ్మి గిట్టుబాటు ధర రాక బాధపడుతున్నారని లైసెన్సులు లేకుండా పత్తి కొనుగోలు చేసే దళారులకు అమ్మకం చేయవద్దని ప్రతి ఒక్క రైతు పత్తిని నేరుగా మండలంలోని జిన్నింగ్ మిల్లులోని సిసిఐ కేంద్రం ద్వారా అమ్ముకోవాలని తెలిపారు దళారులకు అమ్మడం వల్ల రైతుకు సరైన గిట్టుబాటు ధర రాకపోవడం జరుగుతుంది అన్నారు రైతు ఇంట్లో ఉన్న పత్తి ని 12 శాతం ఉన్నదో లేదో తెలుసుకోవాలంటే సుజాతనగర్ మండలంలో ఉన్న ముగ్గురు ఏ ఈ ఓ ల వద్దా యంత్రాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు




# మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జన్మదిన వేడుకలు,

**ఘన నివాళులర్పించిన -మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,**



**జవహర్ నగర్, నవంబర్, 19:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, ఆధ్వర్యంలో నిర్వహించిన భారత తొలి మహిళ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ భారతీయ మహిళ శక్తికి ధైర్య సాహసాలకు ప్రతీక, దొరతనం జమీందారీ వ్యవస్థను అంతం చేసి గరీబి హటావోతో పేదరికాన్ని, అసమానతల్ని తగ్గించిన మహానేత ఉక్కు మహిళ భారతరత్న తొలి మహిళ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేణు,యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్ల వినయ్ కుమార్, భాస్కర్,విజయ్, మహిళా నాయకురాలు సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

## ఏసీబీ వలలో అవినీతి రెవెన్యూ ఆఫీసర్!!

**లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ ఆర్ఐ**
**"క్లైమాక్స్"లో గాయబ్ అయిన నిందితుడు**

**పెద్దపల్లి/ అంతర్గాం : నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గం పరిధిలోని అంతర్గాం ఏసీబీ అవినీతి రెవెన్యూ ఆఫీసర్ వలకు చిక్కాడు. మంగళవారం ఆర్ఐ తన కార్యాలయంలో ఆలకుంట మహేష్ అనే వ్యక్తి వద్ద 12 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఉండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న నేపథ్యంలో ఈ తతంగమంతా జరగగా, అవినీతి అధికారి బాధితుడిని లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను సంప్రదించినట్లు సమాచారం. "క్లైమాక్స్"లో గాయబ్ అయిన నిందితుడుకి ది ఎండ్ కార్డ్ ఎలా ఉంటుందో వేచి చూద్దాం.

## మంజీరా నీటి సరఫరా సమస్యను పరిష్కరించండి

**-ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత**



**కుత్బుల్లాపూర్ నవంబర్ 19 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజుల రామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ ఫేజ్ -2, కైసర్ నగర్ వాసులు మంగళవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలో నెలకొని ఉన్న మంజీరా నీటి సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజల మంచి నీటి కష్టాలను తీర్చేందుకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజీరా నీటి పైప్ లైన్ ను వేయించగా ఎన్నికల కోడ్ తో మంజీరా నీటి మెయిన్ లైన్ కు కాలనీ కి వచ్చే కనెక్షన్ ను కలపకపోవడంతో మంజీరా నీటి సరఫరా లేక నేటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఫోన్ ద్వారా జలమండలి అధికారులతో మాట్లాడుతూ కాలనీలలో లక్షల రూపాయలను వెచ్చించి చేపట్టిన మంజీరా నీటి పైప్లైన్ ను వెంటనే మెయిన్ లైన్ కు కలిపి ప్రజలు ఎదుర్కొంటున్న మంజీరా నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు అజయ్ గుప్తా, సీనియర్ నాయకులు సాయిబాబా, రసూల్ బాయ్, సురేష్, ఉషన్ బీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నదాంట్లో పేదలకు కొంత పంచుదాం!!

**అన్నదానాల పేరిట పేదోడి కడుపు నింపుదాం**
**కళ్ళ ఎదుట ఉన్న నిస్సహాయులకు ఆపన్న హస్తము అందిద్దాం**
**ఉజ్వలమ్మ సంతోషాన్ని ఊరంతా పంచుతా**
**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉన్నదాంట్లో పేదలకు కొంత పంచుదాం అని పిలుపునిచ్చారు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. ఈ మేరకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే కూతురు ఉజ్వల జన్మదినం సందర్భంగా గోదావరిఖని పోచమ్మ మైదానంలో శ్రీ ధర్మశాస్త్ర 41 రోజుల అన్నదాన వేదిక కార్యక్రమం సందర్భంగా నిరుపేదలకు అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాత, మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ.... అన్నదానాల పేరిట పేదోడి కడుపు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీధర్మశాస్త్ర కౌటం బాబుకి సహకారం అందిద్దామని అన్నారు. కళ్ళ ఎదుట ఉన్న నిస్సహాయులకు ఆపన్న హస్తము అందిద్దాం అని తెలిపారు. ఉజ్వలమ్మ సంతోషాన్ని ఊరంతా పంచడానికి విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## మూసపేట్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.



**కూకట్ పల్లి,నవంబర్19 (వార్తాప్రభ):** దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయురాలు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మంగళవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షులు చున్నుపాషా ఆధ్వర్యంలో మూసాపేట చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.జయంతి సందర్భంగా స్కూల్ పిల్లలకు పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, శేరీ సతీష్ రెడ్డి,రఘు,సతీష్ గౌడ్,వేణు,సంతు,కరక పెంటయ్య, మనోజ్, ఏ.మల్లేష్ యాదవ్,టి.వినయ్,సచిన్ స్వరూప,జోజ్గమ్మ,కె.శ్రీను, మహిళలు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## చంద్రబాబుతో అంత ఈజీ కాదు

టీడీపీ అధినేతగా దాదాపు అర్ధ శతాబ్దం రాజకీయాల్లో ఉన్న నాయకుడిగా చంద్రబాబుకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన వ్యూహాలు చాలా పదును తేరి ఉంటాయి. బాబు పని అయిపోయింది అనుకున్న ప్రతీసారీ ఆయన రివ్వున ఎగిరి నింగిని చూపిస్తారు. అలా తేలికగా చూసిన వారే ఆశ్చర్యపోయే విధంగా అద్భుతాలు సృష్టిస్తారు.చంద్రబాబు మీద ఎన్నో విమర్శలు ఉండవచ్చు. కానీ ఆయనలో అంతకు మించి ఎన్నో అనుకూల అంశాలు ఉన్నాయి. ఆయనకు పట్టుదల చాలా ఎక్కువ. ఆయన ఒకసారి ఒక విషయం మీద ఫోకస్ పెడితే అంత తేలికగా వదిలిపెట్టరు.ఇక బాబుకు లేనిది భేషజం. ఆయన ట్రూ పొలిటీషియన్. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆయన అందుకుని ముందుకు సాగుతారు. దీనిని కొంతమంది అవకాశ వాదం అంటారు. కానీ రాజకీయాలు అంటేనే డైనమిక్ గా ఉంటాయి. నిన్నటిది నేడు ఉండదు, అలాంటపుడు కాలానికి తగిన విధంగా బాబు ముందుకు సాగితే తప్పేంటి అన్న వారూ ఉన్నారు చంద్రబాబు చూసేది లక్ష్యాన్ని దాని వెనక విజయాన్ని. మిగిలిన విషయాలను ఆయన పట్టించుకోరు. ఇదిలా ఉంటే ఏడున్నర పదుల వయసులో బాబు ఏపీకి నాలుగవ సారి సీఎం గా ఉన్నారు. బాబు మీద ఇపుడు జనాలకు ఉన్న భావన ఏంటి అంటే ఆయన మీద ఎంతో గౌరవం. ఆయన సీనియర్ మోస్ట్ సిటిజన్ గా ఉన్నారు.ఎన్నో చూశారు. ఎంతో అనుభవం గడించారు. ఆయన జీవితంలో ఎత్తులు చూసిన తరువాత లోతులు చూసిన తరువాత అంతా నేర్చుకున్నాక ఇక ఆయన కోరుకునేది జన సంక్షేమమే కదా అని అందరూ భావిస్తారు. చంద్రబాబు ఇపుడు వచ్చిన ఈ అవకాశాన్ని ప్రజల కోసేమే పూర్తిగా వినియోగిస్తారు అని కూడా అంతా నమ్ముతున్నారుచంద్రబాబు మీద వ్యక్తిగతంగా జనాలకు అయితే ఏ వ్యతిరేకత లేదు, ఆయన ఇమేజ్ కూడా ఎన్నడూ లేనంతగా అగ్ర స్థానంలో ఉంది. బాబు విజన్ అంటే చాలా మంది అడ్మైర్ గా ఫీల్ అవుతారు. ఏపీని గతిని మార్చేది ఆయనే అని విశ్వసిస్తారు. ఇక చూస్తే బాబు టీడీపీని కూడా పటిష్టంగా ఉంచారు.అదే టైంలో పార్టీ కూడా ఎన్నడూ లేని విధంగా బలంగా ఉంది. పైపెచ్చు కూటమి కట్టారు. జనసేన టీడీపీకి అండగా ఉంది. ఈ క్రమంలో టీడీపీ అభివృద్ధి సంక్షేమం రెండింటినీ బాలెన్స్ చేసుకుని వెళ్ళాలని చూస్తోంది. గతంలో చేసిన తప్పులు చేయకుండా జాగ్రత్త పడుతోంది. మరి టీడీపీని ఓడించడం అంటే వైసీపీకి ఉన్న అతి పెద్ద టాస్క్ అనే చెప్పాలి. టీడీపీ కూటమి పట్ల వ్యతిరేకత వస్తుందని అదే తమను గెలిపిస్తుందని వైసీపీ అధినాయకత్వం భావిస్తే మాత్రం అంతకంటే పొరపాటు వేరొకటి ఉండదనే అంటున్నారు.వైసీపీ అధినేత జగన్ చంద్రబాబుని లైట్ తీసుకుంటున్నారా అన్నది కూడా ఈ రోజుకీ చర్చగానే ఉంది. చంద్రబాబుని పట్టించుకోనవసరం లేదు 175 సీట్లూ మనవే అని అధికారంలో ఉన్నపుడు ధీమా పడుతూ వచ్చారు. కానీ అది తప్పు అని ఫలితాలు నిరూపించాయి.ఇపుడు విపక్షంలో ఉన్నా కూడా బాబుని మళ్ళీ జనాలు ఎన్నుకోరు అన్న భ్రమలలో ఉంటే కనుక వైసీపీ దెబ్బ తింటుంది అని అంటున్నారు. ఒక వైపు ఏపీలో కూటమి దూకుడుగా సాగుతూంటే వైసీపీ అధినాయకత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది అని అంటున్నారు.సూపర్ సిక్స్ హామీలలో రెండు కూటమి నెరవేర్చింది. మిగిలినవి ఉన్నాయి. వాటిని కూడా నెరవేర్చాలని డిమాండ్ చేయాల్సిన వైసీపీ నిమ్మళంగా ఉండిపోతోంది అని అంటున్నారు. అయిదు నెలల కూటమి పాలన మీద జనంలోకి వెళ్ళి తన అభిప్రాయాలను చెప్పాల్సిన అవసరం కూటమిని వ్యతిరేకంగా ప్రజాభిప్రాయన్ని కూడగట్టాల్సిన అవసరం లేదా అని అంటున్నారు.జగన్ కి ఇంకా చంద్రబాబు రాజకీయం అర్థం కాకపోతే మాత్రం భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా చంద్రబాబుతో రాజకీయం అంత ఈజీ కాదు అన్నది విశ్లేషకుల మాట. మరి వైసీపీ పెద్దలలో ధీమా చూస్తుంటే దాని వెనక ధీమా ఏంటన్నది అర్థం కావడమే లేదు అంటున్నారు

## కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు

**కలెక్టర్ డీకే బాలాజీ కు ఆహ్వానం పలికిన నాట్య కళాక్షేత్రం**



**మచిలీపట్నం నవం బర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** జాతీయ సాంస్కృతిక పరిశోధన శిక్షణ కేంద్రం (ఎన్సిఆర్టిసి) సీఈవో డా.తాడేపల్లి శర్మ, కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వేదాంతం వెంకట నాగచలపతిరావు మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని కలెక్టరేట్లోని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ స్వర్ణోత్సవాలలో పాల్గొనాలని వారు జిల్లా కలెక్టర్ ని కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో వచ్చే డిసెంబర్ నెలలో 27,28, 29 తేదీలలో కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కు తెలిపారు. ఇది ఒక అంతర్జాతీయ నాట్య సమ్మేళనంగా పండుగ వాతావరణం లో నిర్వహించనున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందిన కళాకారులకు పింఛను మంజూరు చేసే పథకం గురించి ఎన్సీఈఆర్టీ సీఈవో జిల్లా కలెక్టర్కు వివరించగా దాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని వాటి పూర్తి వివరాలు అందజేయాలని కలెక్టర్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

## ఏ బీ సీ లాఫింగ్ క్లబ్ సభ్యులకు కార్తీక వనభోజనాలు



**మల్కాజిగిరి :నవం బర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ ఏ బీ సీ లాఫింగ్ క్లబ్ సభ్యులకు, క్లబ్ సభ్యురాలు సరిత శీలం, సరిత డెంటల్ డైరెక్టర్, రాంపల్లి లోని తమ ఫాంహౌస్ లో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. వినాయక నగర్ కార్పోరేటర్ రాజ్యలక్ష్మి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.. క్లబ్ ప్రెసిడెంట్ వెంకటాచారి, సెక్రటరీ నాగేశ్వరరావు సుధాకర్, దుర్గ ఈసందర్భంగా సరితకి ధన్యవాదాలు తెలిపారు. ఈ లాఫింగ్ క్లబ్ గత 20 సంవత్సరాలుగా ఉదయం 6.30 గంటలనుండి 200 మంది సభ్యులు మినీ ట్యాంక్ బండ్ మీద వ్యాయామం చేయడం కనిపిస్తారు. వీరందరూ ఎంతో ఉల్లసంగా, ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉంటున్నామని తెలిపారు.

## ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ జి .నందకిషోర్, జోనల్ సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ టి .సేవకుమార్

**విజయవాడ పశ్చిమ నవంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**2024 -25 సంవత్సరానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా గుంటూరు ఐఎంఏ బ్రాంచ్ కి చెందిన డాక్టర్ గార్లపాటి నందకిషోర్, జోనల్ సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ టి సేవకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వై .సుబ్బారాయుడు, డాక్టర్ బి. సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత బాపట్ల జిల్లా చీరాలలో గార్లపాటి శరాబంది ,వసంత లక్ష్మి దంపతులకు జన్మించిన డాక్టర్ నందకిషోర్ ,సిద్ధార్థ, గుంటూరు మెడికల్ కళాశాలలో ఎం.బి.బి.ఎస్ పూర్తి చేశారు. విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో చెవి ముక్కు గొంతు వైద్య విభాగంలోఎం.ఎస్ పూర్తి చేశారు .అనంతరం అపోలో, దక్కన్ ,కాటూరి వైద్య కళాశాలలో అధ్యాపకులుగా వివిధ హోదాలలోపనిచేశారు. ఐఎంఏలో బ్రాంచ్ స్థాయి నుండి క్రియాశీలక సభ్యునిగా పేరుపొందిన ఆయన రాష్ట్రస్థాయిలో సంయుక్త కార్యదర్శిగా ,ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఐఎంఏ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు కూడా ఆయన ఆయా పదవులలో ఉన్నప్పుడే వైద్యుల సమస్యల పరిష్కారంలో తనదైన పాత్ర పోషించారు. జోనల్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ టి. సేవకుమార్ తాతా నాగేంద్రరావు, కనకదుర్గ దంపతులకుబాపట్లలో జన్మించారు. బాపట్లలోని ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన, గుంటూరు వైద్య కళాశాలలో ఎం.బి.బి.ఎస్ పూర్తి చేశారు. 1996లో బ్రాడీపేటలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ స్థాపించి అతి తక్కువ ఖర్చుకి వైద్య సేవలు అందిస్తున్నారు. గుంటూరు ఐఎంఏ బ్రాంచ్ లో క్రియాశీలకంగా ఎదిగిన



డాక్టర్ సేవకుమార్, ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులుగా, నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా సేవలందిస్తున్నారు. వీరు ఇరువురు ఈనెల 23వ తేదీన గుంటూరులో జరుగుతున్న మూడు రోజుల 66వ ఐఎంఏ రాష్ట్ర సదస్సులో ప్రమాణ స్వీకారం చేస్తారని డాక్టర్ సుబ్బారాయుడు , డాక్టర్ సాయి కృష్ణ తెలిపారు .

## కమిషనర్ ధ్యాన చంద్ర విఎంసి అధికారులతో ఎంపీ కేశినేని శివనాద్ ఎమ్మెల్యే సుజనా చౌదరి సమావేశం

**సమిష్టి భాగస్వామ్యంతో స్మార్ట్ సిటీని నిర్మించుకుందాం**
**ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే సుజన చౌదరి ల అభిష్టం**

**విజయవాడ పశ్చిమ నవంబర్ 19 :(వార్తా ప్రభ ప్రాతినిధి)** సమిష్టి భాగస్వామ్యంతో విజయవాడ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి అన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర ఇతర అధికారులతో కలిసి మంగళవారం పట్టణాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో నగర అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వ ఆరు నెలల పాలనలో విజయవాడ పార్లమెంటు పరిధిలోని ప్రధాన ప్రాంతాలు, శివారు, కొండ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కార్పొరేషన్ కు ఆదాయం తెచ్చే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలన్నారు. రాబడి పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. పన్నులు ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలన్నారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరిని ఉపేక్షించకూడదని నిక్కచ్చిగా పన్నులు వసూలు చేయాలని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవాడ ను స్మార్ట్ సిటీగా తయారు చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఎంఎల్ఏ సుజన చౌదరి మాట్లాడుతూ విజయవాడ నగర అభివృద్ధిపై పూర్తి దృష్టి




సారించడంతోపాటు రోడ్లు, రైల్వే బ్రిడ్జిలు,శానిటేషన్, స్మార్ట్ టాయిలెట్లు ,స్ట్రామ్ వాటర్ డ్రైయిన్ల ఏర్పాటు తో పాటు ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్ వంటి పలు సుందరీ కరణ కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి బాధ్యతగా బకాయి దారులంతా సహకరించాలని కమిషనర్ తెలియజేశారు. బకాయి దారుల నుంచి రావాల్సిన మొండి బకాయిలను వసూలు చేయాలని సంబంధిత విభాగం అధికారులను కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. పన్నుదారులంతా క్రమం తప్పకుండా తమకు చెందిన ఆస్తి పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలన్నారు.

## మానవస్పర్శకు సజీవ రూపాన్నివ్వడమే అసలైన సాహిత్యం

- రెండు మూడు తరాల సాహితీవేత్తల వృత్తిని, ప్రవృత్తిని రికార్డు చేసిన గ్రంథం
- 'అంతరంగవీక్షణం' పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మానవస్పర్శకు సజీవ రూపాన్నివ్వడమే అసలైన సాహిత్యమని వక్తలు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఠాగూర్ గ్రంథాలయంలో మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ ఆధ్వర్యంలో కొమ్మవరపు విల్సన్ రావు సాహితీవేత్తలతో నిర్వహించిన ముఖాముఖిల సంకలనం 'అంతరంగ వీక్షణం' గ్రంథావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు సాహిత్య ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య ఆవిష్కరించారు. అనంతరం బ్రహ్మయ్య మాట్లాడుతూ– ఒక వ్యక్తిని ఇంటర్వ్యూ చేయడం చాలా కష్టం. అందులోనూ సాహితీవేత్తల్ని ఇంటర్వ్యూ చేయడం మహా కష్టం. ఆ కష్టాన్ని ఇష్టంగా చేసుకుని 34 మంది సాహితీవేత్తల్ని ఇంటర్వ్యూ చేయడం, ఆ ఇంటర్వ్యూలన్నీ కలిపి ఒక గ్రంథంగా తీసుకురావడం ఎంత గొప్ప విషయమో జర్నలిస్టుగా నాకు తెలుసన్నారు. అంత కష్టాన్ని ఓర్చి ఈ పుస్తకం సమాజానికి అందించడానికి విల్సన్ రావు కి సాహిత్యంపై వున్న ప్రేమే కారణమన్నారు. అధ్యక్షత వహించిన సత్యాజీ మాట్లాడుతూ– ఈ పుస్తకంలోని ఇంటర్వ్యూల ద్వారా గొప్ప గొప్ప సాహితీవేత్తల జీవన నేపథ్యం, వారి కష్టాలు, దుఃఖాన్ని ఈ తరం వారు తెలుసుకోవచ్చన్నారు. పుస్తకాన్ని సమీక్షించిన డా. సుంకర గోపాల్ మాట్లాడుతూ– రెండు మూడు తరాల సాహితీవేత్తల వృత్తిని, ప్రవృత్తిని



రికార్డు చేసిన విల్సన్ రావు చరిత్రలో ఓ పేజీగా రికార్డవుతారన్నారు. ఈ పుస్తకం సాహితీవేత్తలకే కాదు సాధారణ పాఠకులకు కూడా రిఫరెన్స్ గ్రంథంగా ఉపయోగ పడుతుందన్నారు. సాహితీవేత్త బండ్ల మాధవరావు మాట్లాడుతూ– విల్సన్ రావు సాహిత్యపు అద్దంలోంచి సమాజాన్ని చూస్తున్న ఒక కొత్తచూపుకు ఈ ఇంటర్వ్యూల గ్రంథం తిరుగులేని నిదర్శనమన్నారు. రచయిత విల్సన్ రావు మాట్లాడుతూ– 34మంది సాహితీవేత్తల జీవన, సాహితీ నేపథ్యాన్ని అక్షరాలుగా మార్చడంలో తాను పడ్డ కష్టాన్ని వివరించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, మల్లెతీగ కలిమిశ్రీ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ పర్యవేక్షించారు.

## కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాల యోగా పోటీల్లో కేబిఎన్ విద్యార్థుల ప్రతిభ

**అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయ యోగ పోటీలకు కేబిఎన్ విద్యార్థులు ఎంపిక**

**విజయవాడ పశ్చిమ, నవంబర్ 19:– (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలోని స్థానిక పి.బి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కృష్ణ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల పురుషుల, స్త్రీల యోగ పోటీలలో కేబీఎన్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఎస్ కే పి వి హై స్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణ రావు తెలిపారు. డిసెంబర్ 24న భువనేశ్వర్ (ఒరిస్సా) లో జరిగే అఖిలభారత అంతా విశ్వవిద్యాలయ యోగ పోటీలకు ఎంపికైనట్లు, ఇది తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని నారాయణ రావు తెలియజేశారు. ఎంపికైన వారిలో పురుషుల జట్టులో వై కె ఎస్ డి గౌరీనాథ్ ( థర్డ్ ఇయర్ బి ఒకేషనల్ ), ఎం రాకేష్ (ఫస్ట్ బీఎస్సీ ఎలక్ట్రానిక్స్), బాలికల జట్టులో ఎండి తెహరాన్ (సెకండ్ బీఎస్సీ బయో టెక్నాలజీ), ఎస్ కె సమీర్ (సెకండ్ బీఎస్సీ బయోటెక్నాలజీ.) ఉన్నట్లు తెలిపారు. వీరు డిసెంబర్లో 24వ తారీఖు నుంచి భువనేశ్వర్ లో జరిగే అఖిలభారత విశ్వవిద్యాలయాల యోగ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.



వీరిని ప్రోత్సహించిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి హేమచంద్రరావుని, విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ పి ఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ కె రామకృష్ణ తదితర అధ్యాపకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## నూనె రోసిరెడ్డి జ్ఞాపకార్థం ప్రేమవిందు (అన్నసమర్పణ)



**రెడ్డిగూడెం నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**:రెడ్డిగూడెం మండలం, నరుకుళ్ళపాడు గ్రామ పంచాయతీ శివారు ఓబులాపురం గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు దివంగత నూనే రోశిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు నరుకుళ్ళపాడు గ్రామ సర్పంచి నూనె అప్పిరెడ్డి గ కుటుంబం ద్వారా మంగళవారం నాడు రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ కార్యాలయంలో నిరుపేదలైన వారికి ప్రేమవిందు(అన్న సమర్పణ) జరిగింది. వారికి సంస్థ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## పశ్చిమ ఎమ్మెల్యే సుజన చౌదరి ని కలిసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**విజయవాడ పశ్చిమ నవంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడి గా ఇటీవల నియమితులైన సీనియర్ రాజకీయ నాయకులు జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడిగడపలోని సుజనా చౌదరి ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఇటీవల జనసేన లో చేరిన నేతలతో ఉదయభాను సుజన చౌదరి ను కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి కి అండగా నిలబడిన జనసేన నేతలకి సుజనా చౌదరి శుభాకాంక్షలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఆంధ్రజోన్ సెంట్రల్ కన్వీనర్ భాడిత శంకర్, కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, మహదేవు అప్పాజీరావు, జనసేన పార్టీ నాయకులు అత్తులూరి పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిఆర్ బాండ్ల కమిటీ సమీక్ష సమావేశం

**టి డి ఆర్ బాండ్ల ను పారదర్శకంగా పరిశీలించండి**
**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టిడిఆర్ పనులను పారదర్శకంగా పరిశీలించారని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర కమిటీ సభ్యులతో అన్నారు. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో టిడిఆర్ బాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గుణదల, డోర్నకల్ రోడ్డు, ఎంజి రోడ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆటోనగర్ వరకు గల ప్రాంతాలలో టి డి ఆర్ బాండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను కమిటీ ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లను అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం స్థలం లేదా నిర్మాణం కోల్పోయిన ప్రజలు, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు ఈ కమిటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ కొరకు మాస్టర్ ప్లాన్ ద్వారా వారు ఎంత ప్రదేశం కోల్పోయారు, ఆ ప్రదేశం యొక్క మార్కెట్ విలువ ఆధారంగా, కమిటీ సభ్యుల అంగీకారంతో టిడిఆర్ బాండ్లను విడుదల చేస్తామని తెలిపారు. ఇప్పుడు వరకు ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తుల వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 31 టిడిఆర్ బొండ్లను, కమిటీ సభ్యులు పరిశీలించారు. అందులో భాగంగా కమిటీ సభ్యుల అభ్యంతరాలు ఏమైనా ఉన్నాయా అని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు మార్కెట్ విలువ ఎంతుందో కచ్చితంగా అంతే ఉన్నాయా అని విచరించారు. కమిటీ సభ్యులను ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను స్వయంగా విచారించి పరిశీలించి, అభ్యంతరాలు ఉన్న, అంగీకరించిన వాటిని తెలుపమన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఆర్ డి, డి టి సి పి రాజమహేంద్రవరం శ్రీనివాస్ మూర్తి, డిటిసిపి (ఏపీ సి ఆర్ డి ఏ )వి. సునీత, సెంట్రల్ తహసిల్దార్ వెంకట రామయ్య, నార్త్ తహసిల్దార్ సూర్యారావు, జాయింట్ సబ్ రిజిస్ట్రార్లు గాంధీ నగర్ ఆరిఫ్, పటమట రేవంత్, గుణదల నందీశ్వర రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు పాల్గొన్నారు.

## విద్యతోనే దేశ అభివృద్ధి సాధ్యం

- విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ డి.సాయి ప్రసాద్



**అనుమసముద్రంపేట నవంబర్ 19 (వార్తాప్రభ)** విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎంఈఓ డి సాయి ప్రసాద్ పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రమైన ఏఎస్పేట లోని ఠాగూర్ పాఠశాలలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ మేరకుమండల విద్యాశాఖ అధికారి సాయి ప్రసాద్ మాట్లాడుతూ మహోన్నత వ్యక్తుల ఆశయా లను గుర్తించుకుంటూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకున్నప్పుడు ఉన్నతంగా ఉండాలని ఎప్పుడూ కూడా విద్యార్థి యొక్క ఆలోచన ఉన్నతమైనదిగా ఉండాలని తెలియజేశారు విద్యార్థులు బాగా చదివి అభివృద్ధి చెందాలని కోరారు అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి డైరెక్టర్ కె దొరస్వామి రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నింగిలో ఉన్నా.. నీటిలో వున్నా.. నేల మాళిగల్లో ఉన్నా ఎవ్వరిని వదలని పోలీసులు

**● ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బంగారు గొలుసు దొంగల ఆటకట్టు ● గొలుసు దొంగతనం (స్నాచింగ్) కేసులో అధునాతన సాంకేతికత పరిజ్ఞాన సహాయంతో నిందితులు అరెస్ట్. ● నిందితులు వద్ద నుండి సుమారు 27.5 గ్రాముల బంగారు ఆభరణాలు......., ● హీరో గ్లామర్ మోటార్ సైకిల్ (రూ 5 లక్షల రూపాయలు) విలువైన చోరీ సొత్తు స్వాధీనం.**

**(యేమినేని వెంకట రమణ)**

**విజయవాడ పశ్చిమ నవంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గొలుసులు దొంగలు కావచ్చు, దోపిడీ దొంగలు కావచ్చు, దారిదోపిడీ ,కిడ్నాపర్లు, రాజకీయ, వ్యక్తిగత దాడులు, దౌర్జన్యం కావచ్చు ఇలాంటి సంఘటనల్లో నిందితులను పట్టుకునే ప్రయత్నంలో నగర పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతో అందరూ చివరకు పోలీసుల నిఘా నేత్రాలు బారినుంచి తప్పుకోలేరు తస్మాత్ జాగ్రత్త అంటూ పోలీసులు ఎన్నోసార్లు తాము ఛేదించిన కేసులు ద్వారా రుజువు చేస్తున్నారు. ఏ కేసులో ఎలాంటి అతితెలివి ప్రదర్శించినా ఈ పోలీసుల నిఘా నేత్రాల నుండీ ఇప్పటివరకూ ఎవ్వరూ తప్పించుకోలేదని పోలీసులు ఛేదించిన కేసుల వివరాలే చెబుతున్నాయి.ఆ క్రమంలోనే విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సభాపతి రోడ్ లో జరిగిన గొలుసు దొంగ చేసిన ఘన కార్యాన్ని పోలీసులు ఛేదించారు భవానిపురం కు చెందిన ఫిర్యాది భవానిపురం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఈ నెల 12 తేదిన ఏకాదశి కార్తీకమాసం అవ్వడంతో ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు లోని ప్రసన్న కాళీ గుడికి వెళ్దాం అని ఉదయం సుమారు 6.20 గంటలకు ఇంటి నుండి నడుచుకుంటూ గుడికి వెళ్తున్నట్లు ఈ క్రమంలో స్వాతి సెంటర్ శ్రీలక్ష్మి టిఫిన్ బండి పక్కసందు లోనికి వచ్చేసరికి ఎవరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బండి పై వచ్చి పిర్యాది మెడలోని బంగారు నానుతాడు లాక్కొని పారిపోయినట్లు ఇచ్చిన ఫిర్యాదు చేశారు. క్రైమ్.నెం.655/2024 యు/ఎస్ 304(2)బి ఎన్ ఎస్ కేసుగా నమోదు చేసిన భవానిపురం పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు.ఆ సంఘటనపై పోలీస్ కమీషనర్ రాజశేఖర బాబు ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ కే.తిరుమలేశ్వర రెడ్డి, క్రైమ్స్ ఏడీసీపీ ఎం. రాజా రావు, పశ్చిమ జోన్ ఏ.డి.సి.పి. గుణ్ణం రామకృష్ణ పర్య వేక్షణలో వెస్ట్ - ఏ.సి.పి. ఏ.దుర్గ రావు అద్వర్యం లో, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ , ఎం. రామ్ కుమార్, భవానీపురం ఇన్స్పెక్టర్ కే.ఉమామహేశ్వర రావు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్నాచింగ్ దొంగతనాలు చేసే అనుమానితుల కదలికల పై పూర్తి నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో దర్యాప్తు బృందాలు అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికత పరిజ్ఞాన సహాయంతో నిందితుల కదలకపై నిఘా ఉంచి, దర్యాప్తు బృందాలకు రాబడిన సమాచారం మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ఆనంద రావు, వారి సిబ్బంది సహకారంతో మంగళవారం ఉదయం 8.30 గంటకు, సి వి ఆర్ ఫ్లై ఓవర్ క్రింద రామరాజ్య నగర్ కట్టవెళ్ళే మార్గ సమీపంలోకి వెహికల్ చెకింగ్ చేస్తుండగా అటుగా బండి పై ఇద్దరు వ్యక్తులు పోలీసుల వారిని గమనించి బండి వెనుకకు తిప్పుకొని పారిపోవడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్ట్ చేయడం జరిగింది. విచారణలో నిందుతుడు అయిన సెడగం కుమార్, తండ్రి పేరు నాగేశ్వర రావు, హైదరాబాద్ ఇతడు పాత నేరస్తుడు, ఇతని పై ఎటిఎం కార్డ్స్ మార్పిడి చేసి వృద్ధులను చీటింగ్ చేసిన ఆరు కేసులు పెండింగ్ లో కలవు, అనేక మార్లు జైలు కు వెళ్లి వచ్చాడు, ఇతని జైలు స్నేహితుడైన యాలాంగి కృష్ణ బాబు, తండ్రి పేరు వెంకటేశ్వర రావు అమలాపురం ఇతను కూడా బైక్



దొంగతమ్ కేసులలో అనేక మార్లు జైలు కు వెళ్లి వచ్చాడు. పై ఇరువురు ను అధునాతన సాంకేతికత పరిజ్ఞాన సహాయం తో గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుంచి గొలుసు దొంగతమ్ కేసులో చోరీ సొత్తు నానుతాడు ను అమ్మడానికి ఇద్దరు కలిసి మరల అదే బండి పై వెళుతున్న సమయంలో అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్ట్ చేశారు. సదరు బండి అమలాపురం లో దొంగతనం చేసిన బండి గా గుర్తించడమైనది. వారి వద్దనుండి 27 .5 గ్రాముల బంగారు గొలుసు, రూ 5 లక్షల విలువైన మోటారు వాహనాలు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

## సమిష్టి కృషి అత్యధిక విద్యుత్ ఉత్పాదన

**చీఫ్ ఇంజనీరు విద్యుత్ కార్మిక సంఘం, తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం అభినందనలు**



**ఇబ్రహీంపట్నం, నవంబరు 19(వార్తా ప్రభ ప్రతినిధి)**–డాక్టర్ ఎన్ టి పి ఎస్ చరిత్రలో అత్యధిక విద్యుత్ ఉత్పాదన సాధించిన సందర్భంగా చీఫ్ ఇంజనీర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం, తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు. తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతనేని సాంబశివరావు ప్రాంతీయ అధ్యక్షులు ఆలపాటి శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజు సారుద్యంలో అందరి సమిష్టి కృషితో ఇప్పటివరకు ఉన్న అత్యధిక రికార్డ్ 50.02 మిలియన్ యూనిట్ల విద్యుత్పత్తిని గత ఏప్రిల్ మాసంలో సాధించగా, ఇప్పుడు 50.17 మిలియన్ యూనిట్లు సాధించి ఆల్ టైం రికార్డు నెలకొల్పి ఘనతను సాధించారన్నారు. చీఫ్ ఇంజనీర్ ను అభినందిస్తూ, వారి నేతృత్వంలో డాక్టర్ ఎన్టీటీపీఎస్ భవిష్యత్తులో మరిన్ని కీర్తి శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ ఈ ఘనత తన ఒక్కడిదే కాదని సంస్థలపై చేసిన ప్రతి కార్మికుడు భాగస్వామ్యం తో నే సాధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు శ్రీపల్లా సత్యనారాయణ, రమణ,తెలుగు నాడు కాంటాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు స్వతంత్రకుమార్ దర్శనపు,ప్రధానకార్యదర్శిమందడపు దుర్గారావు, ప్రచార కార్యదర్శి జొన్నలగడ్డ రాజేష్, రీజనల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటుపల్లిలో రూ.1.65 కోట్లతో 19 సీసీ రోడ్లు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):**– గుంటుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ భూక్యా కవిత, ఎంపీడీవో సునీత శర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.1.65 కోట్లతో గుంటుపల్లిలో 19 సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నిర్ణీత సమయంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సత్కారం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):**– గుంటుపల్లి పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం వరల్డ్ టాయిలెట్ డే నిర్వహించారు. సర్పంచ్ భూక్యా కవిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమ లో పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని చెప్పారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీత శర్మ, ఈవోపీఆర్అండ్ఆర్డీ మనోజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సరిత, గుంటుపల్లి పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ

**● వాణి క్యాటర్స్ ఫుడ్ శాంపిల్స్ ల్యాబ్ కు తరలింపు**

**మచిలీపట్నం నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆ హోటల్ తింటే అంతే సంగతులు అనే రేపటి కోసం దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు. ఇటీవల కాలంలో కల్తీ, నిల్వ ఉన్న మాంసాన్ని బిర్యాని కు ఉపయోగిస్తున్నారంటూ దిన పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి మచిలీపట్నంలో పలు హోటళ్లపై తనిఖీ చేశారు. బిర్యాని శాంపిల్స్ ను ల్యాబ్ కు తరలించారు ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలలో అనేక విషయాలు బయటపడ్డాయి. హోటల్లో పరిశుభ్రత పాటించకపోవడం, ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచిన మాంసం పదార్థాలను ఉపయోగించడం వంటివి తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులతో పలు హోటల్ పై తనిఖీ నిర్వహించామని అధికారులు మీడియాకి తెలిపారు. ఈ సందర్భంగా ఫుడ్ కంట్రోల్ అండ్ సేఫ్టీ అధికారి మాట్లాడుతూ నగరంలో ఉన్న వాణి క్యాటరస్ బిర్యానీ పాయింట్ పై తనిఖీ నిర్వహించామని, ఈ హోటల్ పరిశుభ్రతను పాటించడం లేదని అలానే ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన మాంసాన్ని ఉపయోగించి పదార్థాలను తయారు చేస్తున్నారని, హోటల్ యాజమాన్యం ఎటువంటి మాంసం బిల్లు లు చూపలేదు అని అన్నారు.



ఫుడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించే వారికి ఐదు లక్షల రూపాయల జరిమానా ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధించబడుతుందని తెలిపారు. ప్రజలు కల్తీ ఆహారంపై కృష్ణాజిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలని సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచబడుతుంది అన్నారు. కాక ఒకవైపు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ నిర్వహిస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న వ్యాపారస్తులు తమ షాపులను మూసివేసి వెళ్లిపోయారు. మరి కొంతమంది నిల్వ ఉన్న మాంసాన్ని దాచి జాగ్రత్త పడ్డారు. ఇలానే అధికారులు తనిఖీ నిర్వహిస్తే వ్యాపారస్తులు మచిలీపట్నంలో కల్తీ లేని నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు హోటల్లో లభిస్తాయి.

## కృష్ణాజిల్లా పోలీసులకు వార్షిక క్రీడలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక**






**మచిలీపట్నం నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించే వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2024 ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు పాల్గొన్నారు. ఆహ్వానితులతో కలిసి జిల్లా ఎస్పీ క్రీడా పతాకం ఎగరవేసి క్రీడలను ప్రారంభించారు. పోటీల్లో బందరు, గుడివాడ, గన్నవరం, అవనిగడ్డ సబ్ డివిజన్స్ , ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు అధికారులు పాల్గొన్నారు. క్రీడల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచకంగా గాలిలోకి బెలూన్లను ఎగరవేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక మాట్లాడుతూ క్రీడలు అనేవి మనిషి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, పోలీసు ఉద్యోగులు ప్రతిరోజు తమ విధులలో భాగంగా ఎన్నో రకాల డ్యూటీలు, బందోబస్తులు నిర్వహిస్తూ సతమతం అవుతూ ఉంటారని, ఈ మధ్య కాలంలో కురిసిన భారీ వరదల సమయంలో కూడా పోలీసు అధికారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని చాలామందిని రెస్క్యూ చేశారని, ప్రతిరోజు ఈ విధంగా డ్యూటీలు నిర్వహిస్తూ బిజీ గా ఉండే మీకు ఇలాంటి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహించడం వలన కాస్త ఊరట లభిస్తుందని, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని, అంతేకాకుండా క్రీడలు అనేవి టీమ్ వర్క్, మానవత్వం, సోదర భావం నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఎంతో దోహద పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి రావడం , తమ చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎస్పీ ని సభాముఖంగా అభినందించి, ఈ క్రీడల్లో పాల్గొన్న పోలీసు అధికారులు సిబ్బంది అందరినీ శుభాకాంక్షలు తెలిపి ఈ రెండు రోజులు ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొని అనంతరం మరింత రెట్టించిన ఉత్సాహంతో చురుకుగా తమ విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వార్షిక పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ -2024 ను ప్రారంభించడం జరిగిందని, రెండు రోజులు జరిగే క్రీడలు వ్యక్తిగత, జట్టు విభాగాల్లో అథ్లెటిక్స్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ మొదలైన ఆటలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. క్రీడల సమయంలో క్రీడా స్పూర్తితో ప్రతి ఒక్కరూ స్పోర్ట్స్ మీట్లో పాల్గొనాలని, పోలీస్ అంటేనే 365 రోజులు మానసిక ఒత్తిడిని అధిగమిస్తూ విధులు నిర్వహించడమని, అటువంటి పోలీస్ సిబ్బందికి క్రీడా పోటీలు మానసిక స్థైర్యాన్ని, ఒత్తిడిని దూరంగా ఉంచి, మానసిక ఉల్లాసం, ఆహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు. ఈ మధ్యకాలంలో చాలామంది యుక్త వయస్సులోనే గుండె పోటు కు గురై మరణిస్తున్న తరుణంలో ఈ క్రీడల యొక్క ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఈ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోలీసులుగా మన నియమ నిబంధనలను, విధి నిర్వహణలో ఏ విధంగా పాటిస్తామో, అదేవిధంగా క్రీడలలో ఉన్న నియమావళిని తప్పనిసరిగా ప్రతి క్రీడాకారుడు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ వర్క్ అనేది సమిష్టితత్వంతో కూడుకున్నదని, సిబ్బంది మధ్య పరస్పర సహకారం, సమన్వయం, సమయస్ఫూర్తి ఉంటేనే విజయం వరిస్తుందని, అలాంటి స్ఫూర్తే పోలీస్ విధుల్లో కూడా ప్రతిబింబించడానికి ఈ స్పోర్ట్స్ మీట్ చాలా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఒక వ్యక్తిని మంచి క్రమశిక్షణ కారుడిగా తీర్చిదిద్దేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు.క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఫలితమేదైనా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనే ప్రతి ఒక్కరూ సోదరభావంతో ఆడి క్రీడాస్ఫూర్తిని చాటాలని, వారి యొక్క సామర్థ్యాలను, పటిమను మరో స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించి అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొని ఈ స్పోర్ట్స్ మీట్ ను విజయవంతంగా చేయాలని ఎస్పీ కోరారు. ఈ స్పోర్ట్స్ మీట్ జరుపుకోవటానికి అవకాశం కల్పించిన రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావుకు ఏలూరు రేంజ్ ఐ.జి శ్రీ జి.వి.జి అశోక్ కుమార్ కు జిల్లా ఎస్పీ గారు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు లను చక్కగా చేసినందుకు, క్రీడా ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేసినందుకు ఎఆర్ పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించి పారదర్శకంగా ఈ క్రీడలను నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిలో ఉత్సాహం నింపేందుకు ఎస్పీ స్వయంగా పలు క్రీడలలో లో పాల్గొని వారిలో ఉత్తేజాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) వి.వి. నాయుడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ, బందరు డిఎస్పి ఎం.డి. అబ్దుల్ సుభాన్, అవనిగడ్డ డిఎస్పి పి. మురళీధర్, ఏఆర్ డిఎస్పి కె. వెంకటేశ్వర రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస రావు, ఆర్ఐ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



## వాలంటీర్ల సమస్యపై అసెంబ్లీలో చర్చించి వాలంటీర్లకు న్యాయం చేయాలి

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు డిమాండ్.**



**విజయవాడ పశ్చిమనవంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వాలంటీర్ల సమస్య మీద చర్చించి వాలంటీర్లకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, శాసనసభ స్పీకర్, మంత్రులకు విజ్ఞాపన పత్రాలు పంపించారు. ఈ సందర్భంగా గవర్నర్ పేట లోని బకింగ్ హామ్ పోస్ట్ ఆఫీస్ వద్ద వాలంటీర్లు పోస్టు పంపించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లంకా గోవిందరాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు ప్రకారం 260000 మంది వాలంటీర్లకు న్యాయం చేస్తూ అసెంబ్లీలో చర్చించాలని గత ఐదు నెలలుగా బకాయిలు చెల్లించాలని ఎన్నికల హామీ ప్రకారం పదివేల గౌరవ వేతనం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసినటువంటి వాలంటీర్లను మానవతా హృదయంతో కొనసాగిలా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కోరారు.రాష్ట్రంలో ఉన్నటువంటి వాలంటీర్ లు ముఖ్యమంత్రి కి రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కి విజ్ఞాపన పత్రాలు పంపి వాలంటీర్ల సమస్యను అసెంబ్లీలో చర్చించేలా చూడాలని ఒత్తిడి తీసుకురావాలని మెయిల్స్ ద్వారా పోస్టుల ద్వారా వాలంటీర్లు అందరూ ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ నాయకులు ఆర్.మమత, పి.రాజ్ కుమార్, షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, వి.విజయదుర్గా, కె.రాజ్యలక్ష్మి,కృష్ణవేణి,ఏఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శి లంకే సాయి , సిహెచ్ శ్రీధర్, శ్రీరం రవికుమార్,

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో శ్రీశ్రీ శ్రీ శంకరాచార్య విధు శేఖర భారతీ స్వామీజీ





**విజయవాడ పశ్చిమ నవంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై మంగళవారం శ్రీశ్రీశ్రీ జగద్గురువులు శ్రీ శృంగేరి శారదా పీఠం శంకరాచార్య విధుశేఖర భారతి స్వామీజీ దేవస్థానానికి రాగా ఆలయ ఈవో కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం స్వామీజీ అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు. అలాగే ధర్మపదం వేదిక పై స్వామీజీ ఆసీనులు కాగా ఆలయ వేదపండితులు, విద్యార్థులు స్వామీజీ వారికి వేదస్వస్తి పలికారు.అనంతరం ఆలయ ఈవో మరియు వేదపండితులు స్వామీజీ వారికి పండ్లు, పూలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ స్వామీజీ దేవస్థానంకు వచ్చిన సందర్భంగా సేవ చేసుకొనడం తనకు మరియు అందరికీ చాలా అదృష్టమని, ఆలయంలో జరుగుచున్న వివిధ అభివృద్ధి పనుల గురించి తెలిపి, ఆలయ చరిత్ర మరియు అమ్మవారి గురించి తెలియజేయు 'అపౌరుషేయం' తదితర పుస్తకములు స్వామివారికి నివేదించారు.అనంతరం స్వామీజీ అందరికీ అనుగ్రహ భాషణం అందజేస్తూ శారద పీఠం నకు మరియు అమ్మవారి ఆలయమునుకు గల సంబంధం ను తెలిపారు. ఆలయ ఏడాదికేడాదికి అభివృద్ధి చెంది, పలు మార్పులు జరిగాయని, ఆదిశంకరాచార్యుల వారు మన ధర్మం నకు బలమైన పునాది వేశారన్నారు. అనంతరం ఆలయ ఈవో వివరించిన అభివృద్ధి పనుల గురించి, ఇంకా చేయాల్సిన పనుల గురించి తెలిపారని, సదరు పనులన్నీ త్వరలో పూర్తి అవ్వాలని ఆశీర్వచనం అందజేశారు.

## మానవత్వం చాటుకున్న ఆదురుపల్లి ముస్లిం సోదరులు



**చేజర్ల నవంబరు 19 (వార్తాప్రభ)** మండలంలోని ఆదూరుపల్లిలో సోమవారం బిక్షాటన చేస్తూ వచ్చి స్పృహ తప్పి పడిపోయిన వృద్ధురాలికి ముస్లిం సోదరులు దాహార్తిని తెచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు.తన ఊరు వంగల్లు అని చెప్పిందన్నారు. కదలలేని స్థితిలో ఉన్న ఆమెను అక్కడే ఒక చోట కూర్చోబెట్టి దుప్పటి ఇచ్చారు.ఆహారం ఏమి తీసుకోకపోవడంతో కదలలేని స్థితిలో ఉన్న ఆమెను అక్కడే ఉంచి పాలు ఇచ్చారు. మంగళవారం పరిస్థితి విషమించడంతో 108 వాహనానికి సమాచారం ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మానవత్వం చాటుకున్న ముస్లిం సోదరులను పలువురు అభినందిస్తున్నారు.ఆమెకు సంబంధించిన బంధువులు ఎవరైనా ఉంటే వచ్చి ఆ వృద్ధాప్య మహిళను తీసుకుపోవాలని వారు కోరుతున్నారు.

# అయ్యప్పలకు భక్తిభావంతో చిద్ది సంతర్పణ

## నాడు కాయకష్టం జీవితం ... నేడు అయ్యప్ప అనుగ్రహంతో నలుగురికి ఆదర్శనీయ జీవితం...



**చెరుకుపల్లి నవంబర్ 19 ( వార్తాప్రభ ప్రతినిధి ):-** ఇంతింతై వటుడింతై అన్నట్లుగా యవ్వనత్వంలో ఎండనకా వాననకా రేయింబవళ్ళు అలుపెరుగని ఎట్టిచాకిరి చేసి జీవన నడవడికను సాదాసీదాగా కొనసాగిస్తున్న కాలమందు హరి హర పుత్రుడు కందుల వెంకటేశ్వరరావు కలలోకొచ్చి నాయనా... నీవు నా మాలధారణను ధరించి నా సేవకు పాత్రులవ్వండంటూ స్వామి వారి ఆజ్ఞాపనతో ముగ్ధుడైన వెంకటేశ్వరరావు ఖర్చులు గురించి వెనకా ముందు ఆలోచించకుండా ఇక నాజీవితానికి అయ్యప్ప స్వామియే శరణ్యమంటూ తలంపుతో నాంది పలుకుతూ తనకున్న శక్తిమేరకు వెనుకా ముందు ఆలోచించకుండా మాలధారణను ధరించి అకుంఠిత దీక్షను పూని శబరిమల అయ్యప్పను కనులారా దర్శించు సౌభాగ్యంబును పొందిన నాటినుండి అయ్యప్ప దీవెనలతో భోగ భాగ్యంబులు సిద్ధించును గాకా అంటూ కృపా కటాక్షములు ప్రసాదించడంతో నక్కతోక తొక్కిన చందంగా సుడితిరిగి తాను ఏ వ్యాపార కార్యాన్ని తలపెట్టినను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొంగు బంగారమై వర్ధిల్లటం మూలంగా అంచెలంచెలుగా ఊహించని రీతిలో సిరిసంపదలు సిద్ధించి వస్తుండడంతో కందుల వెంకటేశ్వరరావు తాను వ్యాపార రిత్యా సంపాదించినదాంట్లో సగభాగాన్ని ప్రతి యేటా మాలధారణ వేళయందు మాలలు ధరించి అసంఖ్యాకంగా తరలివస్తున్న అయ్యప్ప స్వాములకు ఇది ఉంది..అదిలేదు... అనే సవాలక్ష వంకలకు తావ్వివకుండా షడ్రుచులతో కూడిన ఘుమఘుమలాడే వంటకంబులను భిక్షతో పాటు చద్ది కార్యాన్ని మండల కేంద్రమైన చెరుకుపల్లిలో వేంచేసి ఉన్న అతి ప్రాచీన దేవాలయమైన చెన్నకేశవస్వామి విశాల సన్నిధానంలో కందుల వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసి స్వామి వారి వరప్రసాదంగా భావించి ఆస్వాదించడానికి వచ్చే అయ్యప్ప స్వాములు పది కాలాలు పాటు గర్వపడేటట్లు బహు హుందాతనంగా సమర్పణ చేసే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వాహణ చేస్తూ యావన్మంది మాలధారణ స్వాములు కడుపారా భుజించేటట్లు తన స్వహస్తాలతో వితరణ చేసి పుణ్యభాగ్యాన్ని ఇట్టే కైవసం చేసుకుట్టున్న దానగుణమనస్వీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి అన్న సంతర్పణ కమిటీ అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు వార్తాప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ అయ్యప్పస్వామి కరుణా కటాక్షములతో మా కుటుంబంతో పాటుగా మా అన్నప్రసాద వితరణ కమిటీ ఉపాధ్యాయులు కంచి శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులైన నాగుల పున్నారావు, వుయ్యూరు రవీంద్రబాబు, పేరం శివశంకర్ ఉభయులం కలిసికట్టుగా ఎల్లకాలం మాలధారణ పిరియడ్ లో వాతావరణం అనుకూలించక పోయినను ప్రత్యామ్నాయ మార్గంలోనైనా భిక్ష మరియు చద్ది సంతర్పణ కార్యక్రమాన్ని మాలధారణ స్వాములకు నిర్విరామంగా విధిగా నెర్వర్తిచేందుకు భక్తి భావంతో కంకణం కట్టుకొని ఉన్నానని తెలిపారు.

# పేదరిక నిర్మూలన చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ

**-ఇందిరా అడుగుజాడల్లో నడవాలి**
**- కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మరియు కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి,నవంబర్19 (వార్తాప్రభ):** దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయురాలు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మంగళవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఆసియాలో అతిపెద్ద కానుక పేరుందిన కే.పి.హెచ్.బి. కాలనీ లోని మలేషియన్ టౌన్షిప్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి భారతరత్న ఇందిరాగాంధీ ది అన్నారు. దేశంలో మరే ప్రధాని చేపట్టని విధంగా ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు ఇలాంటి పథకాలతో పాటు గరీబి హటావో పేరుతో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ని ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ సూచించారు. ఆదర్శంగా పరిపాలించిన తీరుతో పాటు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళ నాయకురాళ్లు.... లకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో.... కె.పి.హెచ్.బి. డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకలు మైకల్, లక్ష్మీనారాయణ, పొడుగు అప్పారావు, రంగస్వామి, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేష్మ,గిరి నాయుడు,శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, బాబురావు, నితీష్ గౌడ్, మరియు మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు వివిధ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు...

### ఏమి చేసినా మంచి జరగాలి



గళమెత్తి పాడినా
శివమెత్తి ఆడినా
అందరికిలను మేలు
జరిగిన చాలు చాలు
మాట మాట్లాడినా
పనులెన్ని చేసినా
పరహితం కోరాలి
ప్రగతి బాట వేయాలి
తలపులెన్ని తలచినా
దేవున్ని కొలచినా
అవని హర్షించాలి
పరమాత్మ మెచ్చాలి
స్నేహమే పంచినా
ప్రేమ ధార ఒలికినా
అందరికి నచ్చాలి
ఉపకారమవ్వాలి
చదువులెన్ని చదివినా
పదవులెన్ని పొందినా
వినయంతో బ్రతకాలి
మొక్కలా ఎదగాలి
పేరెంతో వచ్చినా
ఘన కీర్తి తెచ్చినా
గర్వాన్ని వీడాలి
అందరూ పొగడాలి

**-గద్వాల సోమన్న**
9966414580

# సోషల్ రెస్పాన్సిబిలిటీ సింగరేణికి గుండెకాయ!!

**నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడం ప్రధాన ధ్యేయం**
**స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు ట్రైనింగ్**
**సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్**




**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**సోషల్ రెస్పాన్సిబిలిటీ సింగరేణికి గుండెకాయ అని తెలిపారు ఆ సంస్థ ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని తిలక్ నగర్లోని రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ ద్వారా గ్యాస్ వెల్డింగ్ నెల రోజుల శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు జీఎం సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జివిఎం మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడం సంస్థ ప్రధాన ధ్యేయం అని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు ట్రైనింగ్ ఇస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటుపడుతున్నటువంటి గొప్ప రెస్పాన్సిబిలిటీ కలిగిన కంపెనీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# దమ్మపేట చౌరస్తాలో ఇందిరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన పొదెం వీరయ్య

- **పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం.భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ, ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకం అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కీర్తించారు. మాజీ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. దమ్మపేట సెంటర్ లో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఇందిరా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం డీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య ఆవిష్కరణ చేసిన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఇందిరాగాంధీ 1917 నవంబర్ 19న అలహాబాద్లోని ఆనంద్ భవన్లో భారత దేశపు తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ దంపతులకు జన్మించారన్నారు. ఆమె అసలు పేరు ఇందిరా ప్రియదర్శిని అని కాగా, లండన్ లోని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్నారని తెలిపారు. 1964లో ఆమె తండ్రి, భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ మరణం అనంతరం ఇందిరా గాంధీ రాజ్యసభకు ఎన్నికైందనీ లాల్ బహదూర్ శాస్త్రి మంత్రిమండలిలో ప్రసారశాఖ మంత్రిగా ఆమె విశిష్ట సేవలు అందించిందన్నారు. ఈక్రమంలో 1966లో మొదటిసారి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించి.. దేశ మొదటి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ చరిత్ర సృష్టించిందన్నారు. కాగా, నేటి వరకు మరో మహిళ భారతదేశ ప్రధాని పదవిని అధిష్టించకపోవడం ఇందిరా గాంధీ ఇప్పటివరకు తొలి మహిళా ప్రధాని కావడం విశేషం అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, గరీబీ హఠావో వంటి గొప్ప పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానిగా ఇందిరాగాంధీ నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,మండల కాంగ్రెస్ నాయకులతో పాటుగా వివిధ అనుబంధ సంఘ నాయకులు, మహిళా సంఘ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖజానాకు భారీ గండి.

- **ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కు చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం.**
- **టిప్పర్లతో భారీగా మట్టి రవాణా.**
- **పట్టించుకోని మైనింగ్,రెవెన్యూ శాఖ అధికారులు.**
- **దుమ్ము లేపుతున్న మండవల్లి, పి గన్నవరం భారీ వాహనాలు**





**మండవల్లి నవంబర్ 19 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, మండవల్లి మండలం, పి గన్నవరం గ్రామంలో భారీ వాహనాలతో భారీగా మైనింగ్, మట్టి రవాణా చేస్తున్న ప్రభుత్వ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు, మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు, సుమారు 70 నుంచి 80 టన్నుల భారీ టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న అధికారులు చూసిన చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ భారీ వాహనాల వల్ల రోడ్లు పడిపోతున్నాయి అని గ్రామస్తులు వాపోతున్నారు. అంతేకాకుండా ఈ భారీ వాహనాలు అతివేగంగా వెళ్లడం వల్ల. దుమ్ము ధూళి లేచి కాలుష్యం తీవ్రత పెరిగి గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు భారీ వాహనాలతో టిప్పర్లతో మట్టి రవాణాను జరగనివ్వనని కచ్చితంగా తెలియజేశారు. అయితే కొంతమంది ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కు మచ్చు తెచ్చే ప్రయత్నం,చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.కనుక వెంటనే రెవిన్యూ శాఖ అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు స్పందించి ఆర్డీవో, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ మైనింగ్ వ్యవహారంపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నారు.

# కామాక్షి దేవికి కాసుల హారం సమర్పణ

**విరాళాలతో కామాక్షి దేవికి కాసుల హారం, వడ్డానం, తాళిబొట్టు చేయించిన భక్తులు**



**సంగం, నవంబర్ 19 (వార్తప్రభ):** ఈ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగంలోని శ్రీ కామాక్షిదేవీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయం లో భక్తులు సహకారం తో అమ్మవారికి కాసులహారం, వడ్డాణం, తాళిబొట్టు సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాసులహారం, వడ్డాణం, తాళిబొట్టు లను పల్లకిపై ఉంచి గ్రామం లో గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి సమర్పించే కాసుల హారం, వడ్డాణం, తాళిబొట్టు లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి కాసుల హారం, వడ్డాణం, తాళిబొట్టు లను సమర్పించారు. భక్తులు స్వామి అమ్మవార్ల ను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సంగం లో ఎన్డీఆర్ఎఫ్ బృందాల పర్యటన



**సంగం, నవంబర్ 19 (వార్తప్రభ):** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం లోని పలు ప్రాంతాలలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పర్యటించాయి. సంగం సమీపంలో ఉన్న బీరాపేరు వాగును, పెన్నానది ను వారు సందర్శించారు. రాబోయే రోజుల్లో సైక్లోన్ వచ్చే సూచనలు ఉన్న నేపథ్యం లో వారు ముందస్తుగా నదులు వాగులను పరిశీలించారు. ప్రధానంగా వరదల సమయంలో ఎక్కువ ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను పరిశీలించి.. అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని దానిపై వారు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీసులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కి నివాళులర్పించిన సర్పంచ్ నాగరాజుగౌడ్.



**: కైకలూరు నవంబర్ 19 (వార్తా ప్రభ)** ఈరోజు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కైకలూరు మండలం ఆచవరం గ్రామ సర్పంచ్ మరియు కైకలూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట నాగరాజు గౌడ్ ప్రముఖ నాయకురాలికి పూల మాలలువేసి కేక్ కట్ చేసి ఘనంగా ఇందిరాగాంధీ జయంతిని నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కట్ట నాగరాజుగౌడ్ మాట్లాడుతూ,రాహుల్ గాంధీ రేపు రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి అవటం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కష్టపడతామని నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు ఏలూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరియు పిసిసి డెలిగేట్ కట్ట నాగరాజ్ గౌడ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ జోన్ పోలీసులకు ఉచిత వైద్య శిబిరం



**కూకట్ పల్లి,నవంబర్19(వార్తాప్రభ):**ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్న పోలీసులు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ వెల్లడించారు . మంగళవారం బాలానగర్ జోన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు మూడు రోజులపాటు నిర్వహించనున్న మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద నగర్ లోని రిక్రియేషన్ క్లబ్ మరియు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు జరిగింది. బాలానగర్ జోన్ పరిధిలోని కూకట్ పల్లి బాలానగర్ ఏసిపి పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని వీటిలో ముఖ్యంగా మహిళలు క్యాన్సర్ కు సంబంధించిన పరీక్షలు సైతం చేసేందుకు వీలుగా ఏర్పాట్లను చేశామన్నారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏసీపీ శ్రీనివాసరావు,సిఐ.ముత్తు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీకి నివాళులు



**చేజర్ల నవంబరు 19 (వార్తాప్రభ)** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా మంగళవారం ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న ఓ ప్రైవేట్ విద్యాలయమైన మానస ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది.చేజర్ల గ్రంథాలయం శాఖా తరపున ఈ పోటీలు నిర్వహించామని గ్రంథాలయ శాఖ వారు తెలిపారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మెమరీ మానేజ్మెంట్ పై సదస్సు




**విజయవాడ పశ్చిమ నవంబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వన్ టౌన్ పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జున రావు కాలేజీ అఫ్ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్ )లోని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సు డిపార్టుమెంట్ఆధ్వర్యంలో గ్రంధాలయ అధికారి పి. ప్రసాద్ సారధ్యంలో "జాతీయ గ్రంధాలయ దినోత్సవం"సందర్భంగా ఐదవ రోజు మంగళవారం కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరాయ ప్రాంగణంలోమెమరీ మానేజ్మెంట్పై ఇంజనీరింగ్ ప్రదమ సంవత్సవరపు విద్యార్ధులకు సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రఖ్యాత జ్ఞాపకశక్తి నిపుణుడు డి. ఆదిత్య కుమార్ విద్యార్థులను ఉద్దేశిస్తూ విద్యార్థి దశలో ప్రతి అంశాన్ని ఏంతో శ్రద్ధతో కూలంకుశంగా నేర్చుకొ నిమంచి జ్ఞాపకశక్తిని పెంపొందించుకొని సమర్ధవంతమైన వ్యూహాలతో సన్నద్ధంఅయ్యి మంచి లక్ష్యాలనుఏర్పరచుకొని భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి గల మెళకువలను వివరించారు.ప్రస్తుత ఆర్టిఫిసియల్ ఇంటిలిజన్స్ రంగాలలో వస్తున్న నూతన టెక్నాలజీ మరియు ఇన్ఫర్మేటివ్మెమరీలోని మార్పులకు దీటుగా మరింత శక్తివంతంగా మన ఆలోచనా సరళి మరియు జ్ఞాపకశక్తిపెరుగుదలకు గల మెళకువలను ప్రతిఒక్కరు నేర్చుకోవాలని కోరుతూ మెమరీ మెరుగుదల పద్ధతులు,ఏకాగ్రత మరియు దృష్టిని మెరుగుపరచడానికి వ్యూహాలు, ప్రభావవంతమైన నోట్-టేకింగ్ మరియురిటెన్షన్ పద్ధతులు, మెరుగైన జ్ఞాపకశక్తి నిలుపుదల కోసం ఆలోచనాత్మక వ్యాయామాలు, కమ్యూనికేషన్స్కిల్స్ మెరుగుపరిచే వివిధ పద్ధతులను గూర్చి అత్యంత ఆకర్షణీయమైన పద్దతులలో వివరిస్తూవిద్యార్థులతో కొన్ని మెమరీ గేమ్ను నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు .కార్యక్రమానంతరం ముఖ్య అతిధిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ శరవణ కుమార్ ,వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్)- డాక్టర్ కె. సురేష్ బాబు , వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్)- డాక్టర్ ఎ.పతంజలి శాస్త్రి, కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ యస్. మణికంఠ , యాంటి రాగింగ్ కన్వీనర్, లైబ్రరీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. నరేష్ దుశ్శాలువతో సన్మానించి మేమొంటోనుబహుకరించారు, మరియు లైబ్రరీ అసిస్టెంట్లు యం. కనకరావు, వై యల్లమంద రావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస పూజల్లో పాల్గొన్న శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి



**కలువాయి నవంబరు 19 (వార్తాప్రభ)** మండలంలోని రాజుపాళెం పరమానంద ఆశ్రమంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు పాల్గొన్న శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన వేద పండితులు.చిన్న జీయర్ స్వామి చేతులమీదుగా లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో భక్తి భావం పెరగాలని కార్తీక మాసం లో భక్తులు ఇళ్లలో ఆలయాలలో దీపాలు వెలిగించాలని ఆయన అన్నారు. ఆయన ఉపన్యాసం ముగిసిన అంతరం భక్తులకు చిన్న జీయ్యర్ స్వామి తీర్ధ ప్రసాదలను అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు భుజాలకు శంకు చక్ర ముద్దర్లు వేశారు.చిన్న జీయ్యర్ స్వామి దగ్గర జిల్లా ఎన్ డి సి సి బీ మాజీ చైర్మన్ వేమారెడ్డి శ్యాం సుందర్ రెడ్డి, నెల్లూరు ఉభయ వేదాంత చార్య పీఠం చైర్మన్ వేమారెడ్డి రఘునందన్ రెడ్డి చల్లా రఘురామిరెడ్డి ఆశీర్వచనం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# బాపులపాడు హైస్కూల్ విద్యార్థులకు నగదు బహుమతులు అందించిన మానవత



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 19 (వార్తాప్రభ) :** మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే బాపులపాడు హైస్కూల్లో కెరీర్ గైడెన్స్ మరియు ప్రతిభా పురస్కారాలు మంగళ వారం బాపులపాడు హైస్కూల్లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారు బోయిన కోటేశ్వరరావు చే నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసం కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించి గత సంవత్సరం 6 7 8 9 తరగతులలో ప్రథమ ద్వితీయ స్థానములు సాధించిన విద్యార్థులకు 1000, 500 నగదు బహుమతి మరియు జ్ఞాపికా ప్రశంసా పత్రములు మొత్తము 9, 000 రూపాయల విలువ గలవి అందించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు తోట వెంకట నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది .ముఖ్యఅతిథిగా ఎంఈఓ 1 రాం బాల్ సింగ్ , డాక్టర్ లలితా కామేశ్వరి , గూడపాటి జయ రామచంద్ర రావు , పాబోలు గణేష్ , దయాల ప్రభాకర్ రావు, వడ్డి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో రైతన్నల సమస్యలపై గళమెత్తిన విప్ సౌమ్య

- వైసీపీ ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాల వలన తీవ్రంగా నష్టపోయిన రాష్ట్ర రైతాంగం
- 20వేల ఎకరాల ఆయకట్టు ఉన్న వేదాద్రి ఎత్తిపోతల పథకం పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడింది
- నందిగామ ప్రాంతానికి అప్పటి జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా సహకారం మరువలేనిది
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** గత వైసిపి ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాల వలన తీవ్రంగా నష్టపోయిన రైతులను తగిన విధంగా చేయూతనందించి ఆదుకోవాలని అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రభుత్వ విప్,స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం అసెంబ్లీ సమావేశంలో రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సౌమ్య తమ గళం విప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నదుల అనుసంధానంతో పాటు ప్రాజెక్టులకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టడం జరిగిందన్నారు. అలాంటిది గత ఐదేళ్ళ వైసిపి తుగ్లక్ పరిపాలన వలన ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తపరిచారు. పోలవరాన్ని ఏ విధంగా నాశనం చేశారో మనం కళ్ళారా చూశామన్నారు. ఎత్తిపోతల పథకాల నిర్వహణ సరిగ్గా చేయలేకపోయారని సౌమ్య విమర్శించారు. ఈ క్రమంలో 20వేల ఎకరాల ఆయకట్టు ఉన్న నందిగామ ప్రాంతానికి చెందిన వేదాద్రి ఎత్తిపోతల పథకం కూడా పూర్తిగా నిర్లక్ష్యానికి గురికాబడిందని ఈ సందర్భంగా సౌమ్య గుర్తు చేశారు. నందిగామ జగ్గయ్యపేట రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఈ ఎత్తిపోతల పథకం పూర్తిగా మూతపడిందని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అప్పటి జలవనరుల శాఖమాత్యులు దేవినేని ఉమామహేశ్వరరావు సహకారంతో ఆ స్కీం మరమ్మతులకు నిధులు మంజూరు కాబడ్డాయి. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కంచల – వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని చక్కగా నిర్వహించామని ఆమె అన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ' చందంగా బుడమేరు వరదలు విజయవాడను ఏవిధంగా ముంచేసాయో .. నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాలు మునేరు వరద వల్ల నష్టపోయాయని సౌమ్య అన్నారు. దీని కారణంగా చిన్న చిన్న ఎత్తిపోతల పథకాలు స్కీమ్ లు నష్టపోయాయి దారుణ స్థితిలో ఉన్నాయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు వాటి మరమ్మతులకు తగిన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకోవలసినదిగా శాసనసభ మీ ద్వారా సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నామని సౌమ్య రైతుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని అసెంబ్లీ వేదికగా తెలియచేశారు.

# పాల రైతుల జీవితాలలో అసలైన దీపావళి నేడే

- కృష్ణ మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యురాలు ఎన్ వాణిశ్రీ



**విస్సన్నపేట,నవంబర్ 19 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణా జిల్లాలో కృష్ణ మిల్క్ యూనియన్ పాల రైతుల కుటుంబాలలో పండుగ సంబరాలు మొదలయ్యాయని జిల్లా పాలకవర్గ సభ్యురాలు నెక్కలపు వాణిశ్రీ మీడియా సమావేశంలో తెలియజేశారు. విజయ పాల ఉత్పత్తులు అంటే ఒక బ్రాండ్ అని మా సంస్థ చైర్మన్ చలసాని ఆంజనేయులు మా పాడి రైతుల పాలిట దేవుడని ఆయన దీవెనలతో అసలైన దీపావళి మాకు నేడే వచ్చిందని ఆమె చెప్పారు పాల సేకరణ ధరను 82 రూపాయలు చేయడమే కాకుండా ఆగస్టు 24 నుండి నవంబర్ 24 వరకు నాలుగు నెలలకు వంద రూపాయలకి పది రూపాయల చొప్పున జిల్లా మొత్తం 12 కోట్ల రూపాయలు బోనస్ ప్రకటించడం ఆనందదాయకమన్నారు. ఎన్ని సంస్థలు వచ్చి ఎంత ఆకర్షించాలని చూసినా తొనకకుండ బెనకకుండా ఏ ఒక్కరు బయటకు వెళ్లలేదని కృష్ణ మిల్క్ యూనియన్ కుటుంబంలోనే నమ్మకంతో ఉన్నందుకు అందరికీ మేలు జరిగిందని సంస్థకు రుణపడి ఉంటామని తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని చెప్పారు.

# ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ సంబరాలకు సర్వం సిద్ధం



**విస్సన్నపేట,నవంబర్ 19 (వార్తాప్రభ) :** నాడు తిరువూరు నియోజకవర్గ టిడిపి కష్టకాలంలో ఉన్న సమయంలో అన్నీ తానై తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జిగా సారధ్యం వహించిన శావల దేవదత్ ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ గా ప్రమాణ స్వీకార ఉత్సవ సంబరాలు సర్వం సిద్ధమైనట్టు తెలుస్తోంది. బుధవారం ఉదయం నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సాను భూతిపరులు భారీ ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లి విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) సమక్షంలో ప్రమాణ స్వీకార ఉత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# పిల్లలు కష్ట పడి చదివి,తల్లిదండ్రుల కలలు నిజం చేయాలి

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 19 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల పిజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండెంట్స్ అసోసియేషన్ టీం స్పిరిట్ 2024-25 మండల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినులకు కార్పొరేటర్ మెడల్స్, షీల్డ్ లను బహుకరించారు. ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండెంట్స్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ ని శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,శారీరకంగా బాగుంటేనే పిల్లలు మానసికంగా రాణిస్తారని స్పోర్ట్స్ మీట్ యొక్క ముఖ్య ఉద్దేశం అదే అన్నారు. కష్టపడి చదివి తల్లితండ్రుల కలలు నిజం చేయాలని రాష్ట్రానికి తల్లితండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల్ లెవెల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండెంట్స్ మారోజు ఆచార్య, శ్రీనివాస్ శంకర్, అబ్దుల్ రెహ్మాన్,డాక్టర్ అనిల్ కుమార్,లయన్ డాక్టర్ వెంకటేశ్వరావు,పవన్ కుమార్,ఎన్ ఎస్ రావు,భీష్మా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఇక్బాల్, చైతన్య,త్రిమూర్తులు మరియు తదితర స్కూల్ టీచర్స్ & స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివసాయి క్షేత్రం లో రేపు 21న గురువారం మహా పడి పూజ



**కంచికచర్ల,నవంబర్ 19 (వార్తాప్రభ) :** ఓం శ్రీ స్వామియే శరణవ-య్యప్ప కంచికచర్ల బైపాస్ రోడ్డు పక్కన ఉన్న శ్రీ శివా సాయి క్షేత్రం లో కేరళ తాంత్రిక శేష్ట బ్రహ్మ శ్రీ కె.పద్మనాభన్ నంబూద్రి (పప్పస్వామి) వారిచే కేరళ సంప్రదాయ పద్ధతిలో నవంబర్ 21వ తేదీ శుక్రవారం రాత్రి 7-30 నిమషలకు (21-11-2022) ( మండల పూజ మహోత్సవం) కార్యక్రమానికి శ్రీ తాంత్రిక శేష్ట బ్రహ్మ శ్రీ కె పద్మనాభన్ నంబూద్రి పప్పస్వామి చేతుల మీదుగా. అయ్యప్ప పడి పూజా మహోత్సవం 18 రకాల పుష్పాలతో పూలభిషేకం అత్యంత వైభవంగా జరుగుతుందని, ఆలయ ధర్మకర్తలు గద్దె పావని ప్రసాద్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నంబూద్రి పద్మనాభన్ పప్పస్వామి మాట్లాడుతూ ఈ నెల 21 వ తారీఖు గురువారం తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ, 4-30 నిమిషాలకు గణపతి హెూమం, 5 గంటలకు స్వామి వారికి 18 రకాల ద్రవ్యంలతో మహభిషేకం, 6-00 గంటలకు ఉషపూజ, 7-00 గంటల నుండి 10-00 గంటల వరకు శాస్త గాయిత్రి హెూమం, 11-00 గంటలకు మధ్యాహ్న పూజా 12 గంటలకు స్వామి వారికి నివేదన, సద్ది, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు పేటతుళ్ళు, మంగళ వాయిద్యాలతో నగర సంకీర్తన సాయంత్రం 7.30 నిమిషాలకు పడిపూజ, జరుగుతుంది తెలిపారు ఈదుముడి శ్రీనివాసరావు గురుస్వామి వారిచే అయ్యప్ప స్వామి పాటలు పాడేదరు కావునా 21-11-2022 ఉదయం 4-00 గంటలకు గణపతి హెూమం, ఉదయం 6-00 గంటలకు లక్షార్చన ఉదయం 7-00గంటల నుండి 10-00 గంటల వరకు సహస్ర కలశ అభిషేకం, మధ్యాహ్నం పూజా,తీర్థ ప్రసాదాలు వితరణ. ఈ కార్యక్రమంలో అయ్యప్పలు, భవానిలు, శివా స్వాములు, గోవిందా స్వాములు, ఆంజనేయ స్వాములు, శ్రీ లక్ష్మి తిరుపతమ్మ స్వాములు, మరియు భక్తులు సివిల్ స్వాములు, పెద్ద ఎత్తున అందరూ పాల్గొన్ని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వికరించి స్వామి వారి కృపా కాటాక్షలకు పాత్రులు కాగలరని అయ్యప్ప సేవా సమితి వారు తెలియజేశారు. శ్రీ శివసాయి క్షేత్రం లో అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయ్యప్ప దేవాలయంలో మాలధారణ , ఇరుముడి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

# పారిశుధ్య రక్షణ వ్యవస్థ పటిష్టంగా ఉంటే రోగాలు దరిచేరవు-ఎంపీపీ

- జి.కొండూరు జిపి కార్యాలయంలో ఘనంగా వరల్డ్ టాయిలెట్స్ డే




**జి.కొండూరు,నవంబర్ 19 (వార్తాప్రభ) :** పారిశుధ్య రక్షణ వ్యవస్థ పటిష్టంగా ఉంటే రోగాలు దరిచేరవని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వర రావు పర్యవేక్షణలో వరల్డ్ టాయిలెట్స్ డే(ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం) ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ వరల్డ్ టాయిలెట్స్ డే అనగానే అందరూ చదవకుండా వింతగా చూస్తారని నిజాని కి ఇదే ఎంతో ముఖ్యమైనదనీ, మన ఆరోగ్యాన్ని నిర్ణయించేదన్నారు. ఆరు బయట మలవిసర్జన చేయడం వల్ల రకరకాల రోగాలు వ్యాప్తి చెంది అవకాశం ఉందన్నారు. సర్పంచ్ అరుణ మాట్లాడుతూ జనాభా పెరిగే కొద్దీ పారిశుధ్య సమస్యలు తలెత్తడం సహజమన్నారు. అయితే గ్రామంలో పారిశుధ్య సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకుంటే ఆరోగ్య సమస్యలు ఉండవని అన్నారు. వరల్డ్ టాయిలెట్స్ డే లో భాగంగా జి.కొండూరు గ్రామ పంచాయతీ క్లాప్ మిత్ర, షెడ్ మిత్ర, పంచాయతీ స్వీపర్ లను శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలోని పురవీధులలో ర్యాలీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు,గ్రామ సచివాలయం సిబ్బంది,గ్రామ పంచాయి తీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 2800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం



**నూజివీడు,నవంబర్ 19 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఏలూరు B.శ్రీలత మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, శ్రీ.అవులయ్య వారి ఆదేశాల మేరకు చాట్రాయి మండలం, చాట్రాయి గ్రామములో జరిపిన దాడులలో భూమిలో పాతిపెట్టిన సారాయి కాయుటకు పనికి వచ్చే 28 ప్లాస్టిక్ డ్రుములు, ఒక్కొక్క డ్రుము 100 లీటర్ల తో వున్న 28 ప్లాస్టిక్ డ్రుములను బయటకు తీసి మొత్తం 2800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి బెల్లపు ఊటకు సంబందించిన (1)బానోతు రాజు, తండ్రి దస్రు నివాసము అజ్మీర తండా, వెంకతురం గ్రామము, నల్గొండ జిల్లా అను అతనిని అదుపులోనికి తీసుకోని నేర స్థలమునుండి పారిపోయిన (2) బాణావాతు కృష్ణ, తండ్రి రాములు, నివాసం: చంద్రుపట్ల తండా, మరియు (3)అజ్మీర శ్రీను, తండ్రి లచ్చ, నివాసము: కలగర తండ కు చెందినా వారి పై కేసులు నమోదు చేసి, బానోతు రాజును రిమాండ్ నిమితం కోర్టకు తరలించినట్లు, సారా కాయుటకు పనికి వచ్చే బెల్లపు ఊటలు ఉన్న భూ యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని, అందువలన భూ యజమానులు తమ భూములలో సారా కాయుటకు పనికి వచ్చే బెల్లపు ఊటలు లేకుండా చూసుకోవాలని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ A.మస్తానయ్య తెలిపినారు. ఈ దాడులలో నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్లు అయిన Y.ఈశ్వర రావు , M.ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన, నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం సప్లై చేసే బెల్లం వ్యాపారుల పైన మరియు నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులను నమోదు చేస్తామని, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యొక్క ఫోన్ నెంబర్ 9949539933కు సమాచారం తెలియ చేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తెలియ చేసినారు

# పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి-పి.అనురాధ

- మైలవరం లో ఘనంగా 'వరల్డ్ టాయిలెట్ డే'




**మైలవరం,నవంబర్ 19 (వార్తాప్రభ) :** పారిశుధ్యాన్ని మెరుగుపరి చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీడీవో పి.అనురాధ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా మందిరంలో 'వరల్డ్ టాయిలెట్స్ డే' ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఒకప్పుడు పారిశుధ్య విలువలు తక్కువగా ఉండేవ నీ,ప్రస్తుతం పరిస్థితి మారిందనీ, పారిశుధ్యానికి ఎక్కువ విలువను ఇస్తున్నారని తెలిపారు. ప్రతి ఏడాది పారిశుధ్యం పై అవగాహన కల్పించేందు కు ఐక్యరాజ్యసమితి నవంబర్ 19న ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని నిర్వహిస్తోందని వెల్లడించారు. ఇంకా చాలా మంది బహిరంగంగానే మల విసర్జన చేస్తున్నారని,దీనివల్ల ఎన్నో రోగాలు వ్యాప్తి చెందుతున్నారు. మన దేశంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచ డానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించడం జరిగింద ని తెలిపారు. 2014 నుంచి ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇంట్లోనే మరుగుదొడ్లను నిర్మించి ఇస్తున్నారని, లక్షల పబ్లిక్ టాయిలెట్లను కూడా నిర్మించడం జరుగుతుందని కానీ వాటిని పూర్తిగా వాడుతున్న వారి సంఖ్య తక్కువగానే ఉందని అన్నారు. వరల్డ్ టాయిలెట్ డే లో భాగంగా మైలవరం గ్రామ పంచాయతీ క్లాప్ మిత్ర, షెడ్ మిత్ర, పంచాయతీ స్వీపర్ లను గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రఫీ పర్యవేక్షణలో ఘనంగా సన్మానించారు. అనంతరం వరల్డ్ టాయిలెట్ డే ని పురస్కరించుకొని ర్యాలీ,మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాల యం,గ్రామ సచివాలయం,గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు

**కృత్తివెన్ను,నవంబర్ 19 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామంలోని గొల్ల నాగరాజు కుమారుడు గొల్ల దినేష్ (11 సంవత్సరములు) కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ విజయవాడ స్వర ఆసుపత్రిలో చికిత్స చేయించుకుండటంతో ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి రూ. 1,89,264/-లు ఎల్ వో సి రూపంలో శాసన సభ్యులు వారు మంజూరు చేయించి వారికి ఇవ్వడం జరిగింది. ఎల్ ఓ సి మంజూరు చేసినందుకు ము ఖ్యమంత్రి కి పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య చికిత్స నిమిత్తం శాసన సభ్యుల వారు ఎల్ ఓ సి మంజూరు చేయించడంతో నాగరాజు కుటుంబ సభ్యులు మరియు సాతులూరు గ్రామస్తులు హర్షాతిరేకములు వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ



**ఆగిరిపల్లి,నవంబర్ 19 (వార్తాప్రభ) :** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కి కృషి సల్పాలన్న ఉద్దేశంతోనే ఉత్తమ నాయకత్వ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ జోన్-2 రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి. నాగమణి అన్నారు. మండలం లోని తోటపల్లి లో గల హీల్ పారడైజ్ ఆవరణలో సోమవారం నుండి ఆరు రోజుల పాటు రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించబడుచున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణంలో 24గంటల వైద్యుల అందుబాటులో శిక్షణ ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బి. శ్యామ్ సుందర్ ప్రారంభించగా రాష్ట్ర సమగ్ర శిక్ష పథక సంచాలకులు బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, సీమాట్ డైరెక్టర్ డి. మస్తానయ్య పర్యవేక్షణ లో సుమారు 250 మంది గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర పరిశీలకురాలు సి. హెచ్. శ్రీలత, అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్యామ్ తదితరులు మాస్టర్ ట్రైనీ లు గా నియమించబడ్డారు.

# కౌశల్ పాఠశాల స్థాయి పరీక్షను జయప్రదం చేయండి: డిఇఓ రమేష్



**కాకినాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** కౌశల్ పాఠశాల స్థాయి పరీక్షను జయప్రదం చేయవలసినదిగా జిల్లా విద్యాశాఖధికారి పి.రమేష్ పిలుపునిచ్చారు. నవంబర్ 17 నుంచి 19వ తేది వరకు కౌశల్ ఆన్ లైన్ నమూనా పరీక్షను నిర్వహించారు. 20వ తేదిన 8వ తరగతి విద్యార్థులకు, 21వ తేదీన 9వ తరగతి విద్యార్థుల కు,22వ తేదీన 10వ తరగతి విద్యార్థులకు కౌశల్ పాఠశాల స్థాయి పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌశల్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహిస్తున్న 241 పాఠశాల నుంచి 3378 మంది విద్యార్థులు కౌశల్ పరీక్షకు నమోదు చేసుకున్నారని తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు టికెటింగ్

- బారికేడ్లను , హెచ్చరిక బోర్డుల ఏర్పాటు.



**చల్లపల్లి: అవనిగడ్డ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** అధికారయంత్రాంగానికి తలనొప్పిగా మారిన అక్రమ ఇసుక తోలకాలకు చెక్ పెట్టేందుకు పోలీసులు కార్యాచరణ రూపొందించారు. చల్లపల్లి మండలంలో ఇటీవల అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు యత్నించిన అధికారులు,సిబ్బందిపై అక్రమార్కులు దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు. చల్లపల్లి మండలంలో రేవులు సిఆర్జెడ్ పరిధిలో ఉన్నందున ఇసుక అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డులు ఏర్పాటు చేసి,రేవు ప్రవేశ దారులను బారికేడ్లతో మూసివేశారు. పోలీస్ , రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో టికెటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో , ఎస్ ఐ సుబ్రహ్మణ్యం,డిప్యూటీ తహశీల్దార్ శ్రీలత, ఆర్ ఐ ఘంటసాల కృష్ణ మోహన్, విఆర్ఓలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరిలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

- నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజ్ గిరి,నవంబర్ 19 (వార్తాప్రభ) :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మల్కాజ్ గిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వై ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్ నాయకులు జి ఎన్ వి సతీష్ కుమార్ పిట్టల శ్రీనివాస్ బికే శ్రీనివాస్, రాందాస్ సంతోష్ ముదిరాజ్ రహీం ఎస్ ఆర్ ప్రసాద్ బాబు సత్యనారాయణ కుట్టి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, చెన్నారెడ్డి, శ్రీరామ్, కన్నెమల్ల నాగరాజు రామచందర్, చెన్నారెడ్డి, ఇస్తారీ, యూత్ అధ్యక్షుడు జీడి చరణ్ జీత్ గౌడ్, పిట్టల నాగరాజు, బ్రహ్మయ్య, రోజా, రమణి, కనక లక్ష్మీ, లాస్య,, తదితరులు పాల్గొన్నారు.



సీడ్ కంపెనీల నుంచి విత్తన రైతులకు రక్షణ కల్పించాలని కోరుతూ నూజివీడు రెవెన్యూ డివిజన్ అధికారి యం.వాణి కి మంగళవారం వినతిపత్రం అందజేస్తున్న రైతు,కౌలురైతుల సంఘాల నాయకులు పి.జమలయ్య,రాయంకుల లక్ష్మణరావు,నిమ్మగడ్డ నరసింహ తదితరులు
–మైలవరం,నవంబర్ 19 (వార్తాప్రభ) :

# గుడివాడ లో త్రాగునీటి పరిష్కారానికి చర్యలు గైకొనాలి..

● ఏ.పీ. అసెంబ్లీ క్వశ్చన్ అవర్లో.. గుడివాడ త్రాగునీటి సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ)** గుడివాడ లోని త్రాగునీటి సమస్యలపై.. అసెంబ్లీ క్వశ్చన్ అవర్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాము. గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వలయంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు.. రాబోవు వేసవిలో.. ఇబ్బందులు లేకుండా గుడివాడ ప్రజలకు త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేసారు. గత 20 ఏళ్ల నిర్లక్ష్యానికి గుడివాడలో అనేక సమస్యలు నెలకొన్నాయి.. వాటిలో త్రాగునీటి సమస్య ఒకటి. త్రాగునీటి సరఫరా వ్యవస్థ నాశనమైందని, పురపాలక సంఘ పైప్ లైన్ వ్యవస్థను నాశనం చేసి.. తమ ఫోటోలతో ట్యాంకర్లతో నీరు ఇస్తూ.. సంఘ సేవ చేస్తున్నట్లు గత పాలకులు బిల్డప్ ఇచ్చారు. పట్టణ ప్రజలకు ప్రతిరోజు 20 లక్షల లీటర్ల త్రాగునీరు అవసరమని, కొత్తగా ఏర్పడిన టిడ్కో కాలనీకు అదనంగ 5లక్షల లీటర్లు అవసరం కానున్నాయి. గుడివాడ లోని 43 ఎకరాలు.. 108 ఎకరాల విస్తరణంలో గల మున్సిపల్ సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు సమస్యల వలయంలో ఉన్నాయి. 2014-19 టిడిపి ప్రభుత్వంలో మంజూరైన ఎంఎల్టి ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటును.. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో.. సమస్య మరింతగా జఠిలమైంది. గుడివాడ ప్రజల నీటి కష్టాలను గుర్తించి.. అమృత్ ఫేజ్ -2లో ప్రతిపాదించిన.. 3 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. అమృత్ ఫేజ్ -1లో భాగంగా గుడివాడలో.. 8కిలోమీటర్ల మేర 5 కోట్ల నిధులతో వేసిన నూతన పైప్ లైనుకు.. త్రాగునీటి సరఫరాకు రైల్వే క్రాసింగ్ అనుమతులు ఇప్పించి.. నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి చేయాలి. నూతన పైప్ లైన్ అందుబాటులోకి వస్తే.. మరమ్మతులతో కూడిన.. పాత పైప్ లైన్ వినియోగం తగ్గుతుంది. ఏపీ అర్బన్ గ్రీనరీ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ నుండి 3 సంవత్సరాలుగా రావాల్సిన.. రూ. 5.6 కోట్లతో స్టంతనింగ్ నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ క్రమంలో గుడివాడ ప్రజల నీటి కష్టాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా.. వెనిగండ్ల రాము సభాముఖంగా స్పీకర్ ను కోరారు.

# మెకానిక్‌ల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** మెకానిక్ కుటుంబం నుండి వచ్చిన తనకు మెకానిక్ సోదరుల కష్టానష్టాలపై పూర్తి అవగాహన ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్రం లోని మోటార్ మెకానిక్ ల సమస్యలపై ఎమ్మెల్యే రాము అసెంబ్లీలో ప్రస్తావిస్తూ.. మెకానిక్ కుటుంబం నుండి వచ్చిన తనకు.. మెకానిక్ సోదరుల కష్ట నష్టాలు పూర్తిగా తెలుసునని, మా కుటుంబమంతా ట్రాక్టర్ మెకానిక్ వృత్తిపై ఆధారపడి జీవించామనీ తెలిపారు. రాష్ట్రంలో సుమారు 8 లక్షల టూవీలర్ మెకానిక్స్.. 12 లక్షల వరకు మోటార్ మెకానిక్స్ ఉన్నారని తెలిపారు. మెకానిజం వృత్తిలో ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో అత్యధికులు.. అట్టడుగు, పేద, బలహీన, మైనార్టీ వర్గాలకు చెందిన వారే అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మెకానిక్‌లను కార్మికులుగా గుర్తించలేదు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఈ. వీ. వాహనాల మరమ్మత్తులతో పాటుగా.. మెకానిక్స్ లో స్కిల్ డెవలప్మెంట్ ను పెంచే శిక్షణలు ఇవ్వాల్సిందిగా కోరారు. ప్రధానంగా స్వశక్తితో కష్టపడి పనిచేస్తున్న మెకానిక్ సోదరులకు చేయూతనందించేలా రుణాలు మంజూరు చేయడం.. భీమా వసతులు కల్పించేలా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. మెకానిక్ సోదరుల కష్టాలను స్వయంగా చూసిన తను.. వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలనీ సభ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# కృష్ణా మిల్క్ యూనియన్, మరోసారి పాడి రైతులకు మరింత తోడ్పాటు



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 19 (వార్తాప్రభ) :** రైతు పక్షపాతిగా పేరుపొందిన కృష్ణా మిల్క్ యూనియన్, మరోసారి పాడి రైతులకు మరింత తోడ్పాటును అందించాలనే కృత నిశ్చయంతో సమితి పాల సేకరణ ధరను లీటరుకు 10% వెన్న గల పాలకు కేజీ ఫ్యాట్ కు రూ.20/- రేటును పెంచి, మరియు ఆవు పాలు టోటల్ సాలిడ్స్ కి రూ 15/- పెంచి నిర్ణయించి 01.12.2024 నుండి అమలు జరుగుతుంది అని తెలియపరిచారు. కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతుల పాల సేకరణ ధర పెంపు మరియు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను రెండవ విడత బోనస్ ను సుమారు 12 కోట్ల రూపాయలు ప్రకటన చేయడం జరిగింది . ఈ ఆనందకర విషయం తెలిసిన వివిధ సంఘ అధ్యక్షులు వీరం రాంబాబు, ఆరుగొలను , తుమ్మల రామారావు, దోసపాడు పిన్నమనేని లక్ష్మీ ప్రసాద్, పల్లేర్లమూడి జక్కుల ధనుంజయరావు, మర్రిబందం పామర్తి సత్యన్నారాయణ, మీర్జాపురం ద్రోణవల్లి సుబ్బారావు, జంగం గూడెం, కసుకుర్తి నిరంజనరావు, వీరవల్లి ఎనికెపల్లి వెంకట నారాయణ, ఆర్ ఎస్ పురం కత్తుల జయరాజు, బొమ్ములూరు శనగల వెంకట శివ జ్యోతి, వెంకటాద్రిపురం పత్రికా సమావేశం నిర్వహించి సమితి ఇటీవల వరద విపత్తు కారణముగా తీవ్రంగా నష్టపోయినను పాడి రైతుల శ్రేయస్సు దృష్ట్యా పాల సేకరణ ధర పెంపు మరియు రెండవ విడత బోనస్ ప్రకటన వంటి సాహసోపేత నిర్ణయములు తీసుకోన్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీ చలసాని ఆంజనేయులు కి మరియు పాలక వర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# నూజివీడు బిస్ సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల సమావేశం (అసెంబ్లీ)



**నూజివీడు,నవంబర్ 19 (వార్తాప్రభ) :** నూజివీడు బిస్ సీబీఎస్ఈ పాఠశాలలో టీచర్స్ అసెంబ్లీ (ఉపాధ్యాయుల సమావేశం) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిస్ సీబీఎస్ఈ పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు తరగతి గదుల్లో విద్యార్థులతో ఏ విధంగా మెలగాలి?... విద్యాబోధన ఏ విధంగా చేయాలి?... తదితర పలు అంశాలపై నూజివీడు బిస్ సీబీఎస్ఈ పాఠశాల డైరెక్టర్లు బండి మెలోడీ, బండి శ్యామ్, ఆగిరిపల్లి బిస్ పాఠశాల డైరెక్టర్ బండి హదాషా లు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులకు పలు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిస్ పాఠశాల డైరెక్టర్ బండి మెలోడీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణతో, నిరంతర సాధనతో, సామాజిక స్థితిగతుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర ఉంటుందన్నారు. ఆధునిక ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను బట్టి విద్యార్థులను పాఠ్యాంశాలలో పాటు క్రీడలు, మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండేలా తీర్చిదిద్దాలని చెప్పారు. ఆగిరిపల్లి బిస్ పాఠశాల డైరెక్టర్ బండి హదాషా మాట్లాడుతూ తాను చిన్నప్పటినుండి బిస్ పాఠశాలలో చదువుకుని, ఈ పాఠశాలలోనే డైరెక్టర్ గా విధులు నిర్వర్తించడం ఆనందంగా ఉందన్నారు. విలువలతో కూడిన విద్యను అందించటమే లక్ష్యంగా బిస్ పాఠశాల యాజమాన్యం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు..

శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్దశి వేడుకలు..



**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకటహర చతుర్దశి పర్వదిన వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు కపిలవాయి అశోక్ శాస్త్రి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం.. హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర చవితి రోజున శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈ.వో యార్లగడ్డ వాసు తెలియజేశారు. హోమ పూజల్లో ధర్మకర్తల కమిటీ చైర్మన్ సాయన రాజేష్, సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావు, శలంకాయల లీలా కుమారి, శైలజ, పోతురాజు, పెద్ద సంఖ్యలో భక్తులు, వేద పండితులు పాల్గొన్నారు.

# ఏఎన్నార్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు..



**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో 57వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పి..జి. గ్రంథాలయములో సమావేశం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు గ్రంథాలయంలో గల పుస్తకాలు, పత్రికలు, న్యూస్ పేపర్స్ ను ప్రతి రోజు వినియోగించుకుని ప్రతిభావంతులుగా తయారు కావాలని చెప్పారు. వైస్-ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ మాట్లాడుతూ జనరల్ నాలెడ్జ్, న్యూస్ పేపర్స్, ఇ-బుక్స్ మరియు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి సంభందించిన సమాచారమును క్యూ.ఆర్ కోడ్ ద్వారా ఎలక్ట్రానిక్ రిసోర్సెస్ ను ఉపయోగించుకోవచ్చని విద్యార్థులకు తెలియచేసారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఆన్-లైన్ క్విజ్, వర్చ్యువల్ బుక్ లైబ్రరీ, వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఎల్. రామకృష్ణ ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు, అధ్యాపకులు ప్రకాష్, సుభాషిణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 19 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలంవీరవల్లి శాఖ గ్రంథాలయంలో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూల మాలలు వేసి మహిళలకు రంగవల్లి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పీ స్వర్ణలత అభివృద్ధి కమిటీ సభ్యులు కోడేబోయినబాబి, డ్వాక్రా సంఘాల లీడర్ ఇలపర్తి జయ శ్రీ, రాజవరపు దుర్గ, సుంకర రాజేశ్వరి, శివమ్మ ఇలపర్తి సునంద, పాతూరి ఇందిరా తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాల మహానాడు గుడివాడ అధ్యక్షుడిగా తంటేపూడి అనిల్ నియామకం..



**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** పివి.రావు మాల మహానాడు గుడివాడ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన తంటేపూడి అనిల్ నియమితులయ్యారు. స్థానిక రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ భవన్లో జరిగిన కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పొంగిలేటి జయరాజు.. అనిల్ కు నియమక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ తో పాటు, పలువురు కమిటీ సభ్యులతో రాష్ట్ర అధ్యక్షుడు జయరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. స్వర్గీయ పివి.రావు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, బలహీన వర్గాలకు జరిగే అన్యాయంలో వారికి అండగా నిలవడమే కాకుండా, న్యాయం జరిగేలా పోరాడుతామని ఈ సందర్భంగా మాల మహానాడు గుడివాడ అధ్యక్షుడు అనిల్ పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడిగా నియమితులైన అనిల్ ను మాల మహానాడు నాయకులు అభినందించారు.

# మజ్జాడ నాగరాజుకు ఘన సత్కారం..

● కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ నియామకం పట్ల హర్షం..

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మరియు యూత్ ఐకాన్ కే. తులసీబాబు ల అభినందనలు..





**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** ఏపీ స్టేట్ కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజును స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, ఎయిర్పోర్టు అభివృద్ధి ప్రణాళిక కమిటీ సభ్యులు కె. తులసీబాబు స్వామి మరియు కూటమిపార్టీల నేతలు మ-ళ్ళపూడి రమేష్ చౌదరి.. ఘనంగా అభినందనలు తెలియజేసారు. స్థానిక ఏలూరు రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ప్రజావేదిక) నందు కూటమి పార్టీల నేతలతో కలిసి.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో గుడివాడలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మజ్జాడ కృషి చేయడంతో పాటు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులను సమీకరించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు శ్రమించారన్నారు. మజ్జాడ కృషిని చంద్రబాబు గుర్తించి ఆయనను కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ పదవిని కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మజ్జాడ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

# జీజీహెచ్ లో ప్రత్యేక అంకాలజీ ఓపీ ప్రారంభం



**కాకినాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** క్యాన్సర్ నిర్ధారణ,త్వరితగతి నివారణకు పటిష్టమైన వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని దానిలో భాగంగా కాకినాడ ప్రభుత్వం సర్వజన సామాన్య ఆసుపత్రిలో ప్రత్యేక ప్రివెంటూవ్ ఆంకాలజీ ఓ పి విభాగం ప్రారంభించడం జరిగిందని కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఓపీ బ్లాక్ మొదటి అంతస్తులో 19 వ నెంబర్ ఓపీ విభాగాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవనంలో పెరుగుతున్న పారిశ్రామిక రంగాల కాలుష్యం, క్రిమిసంహారక మందుల వినియోగం ద్వారా ఆహార పదార్థాలు పండించి వాటిని భుజించడం మూలంగా అధిక జనాభా క్యాన్సర్ భారీన పడి ప్రాణాలు కోల్పోవడం తరచు జరుగున్న నేపథ్యంలో ప్రభుత్వం క్యాన్సర్ పై అవగాహన కల్పించి ముందస్తు పరీక్షలు ద్వారా ప్రాణ నష్టం తగ్గించే చర్యలు చెపట్టడం జరిగిందని అన్నారు.తాజాగా జీజీహెచ్ లో వారానికి రెండు రోజులు ప్రతీ మంగళవారం, గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు మూడు రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వారల్, బ్రెస్టు, సర్వాయికల్ క్యాన్సర్ ముందస్తు రోగ నిర్ధారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.నోడల్ ఆఫీసర్ డాక్టర్ రుక్మిణి మాట్లాడుతూ హొమిబాబా క్యాన్సర్ పరిశోధన ఆసుపత్రిలో సంపూర్ణ శిక్షణ కలిగిన 9 మంది క్యాన్సర్ వైద్య నిపుణులతో కూడిన బృందం జీజీహెచ్ లో ముందుస్తు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రేడియోలాజీ ,అంకాలజీ విభాగం అధిపతి జీజీహెచ్ డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసన్ మాట్లాడుతూ క్యాన్సర్ భారిన పడి బాధ పడేదానికన్నా ముందుగానే మెల్కొని జాగ్రత్తపడడం కోసం ఈ విభాగం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎన్ ఏసీ, బయాప్సీ, వంటి పాత పద్ధతులు లేకుండా రోగికి ఎటువంటి నొప్పి బాధా లేని ఆధునిక పద్ధతి ద్వారా ఈ స్క్రీనింగ్ టెస్టు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సురేష్, డాక్టర్ నరేంద్ర,డాక్టర్ సమంత్, డాక్టర్ హరిత, హొటల్ డాక్టర్ సౌజన్య, డాక్టర్ అర్పిత,డాక్టర్ నరసింహలుతో బాటు నర్సింగ్ గ్రేడ్ -1 సూపరింటేండెట్ ఎన్. సంధ్యారాణి,పలువురు నర్సింగ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# గుడివాడ 11వ వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు..



**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు గుడివాడ పట్టణం 11వ వార్డ్ నందు టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 11వ టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబీన్ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల ప్రమాద బీమా మరియు సాధారణ మరణానికి తక్షణ సహాయం కింద 10,000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని.. వార్డ్ లోనీ ప్రజలకు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టపు చిన్న, అస్మ, మోబీన్, మోమిన్, షకీల్, చోటి, యేసు, పద్మ, జనసేనా నాయకులు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రావికి అభినందనల వెల్లువ -శుభాకాంక్షలు తెలిపిన మజ్జాడ..



**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల కూటమి పార్టీల శ్రేణులు, వివిధ రంగాల ప్రముఖుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో రావికి తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో టీడీపీకి అండగా ఉంటూ వస్తున్న రావికి పార్టీ అధిష్టానం సముచిత గౌరవం కల్పించిందన్నారు. తెలుగుదేశం పార్టీకి రావి కుటుంబం అందించిన సేవలకు గుర్తింపుగా కార్పోరేషన్ చైర్మన్ పదవిని సీఎం చంద్రబాబు కేటాయించారని, రావి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మజ్జాడ ఆకాంక్షించారు.

# స్టాంప్ కలెక్షన్ పై విద్యార్థులకు అవగాహన..




**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :**"ఫిలాటలీ" స్టాంప్ కలెక్షన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించే విధానంలో పోస్టల్ శాఖ ద్వారా నిర్వహించే జాతీయ స్థాయి లేఖా రచన పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనాలని గుడివాడ పోస్టల్ డివిజన్ సూపరిండెంట్ చల్లా అప్పారావు తెలిపారు. ఈ లేఖా రచన పోటీ లో అంశం "ది జాయ్ ఆఫ్ రైటింగ్ - ఇంపార్టన్స్ ఆఫ్ లెటర్స్ ఇన్ ఏ డిజిటల్ ఏజ్" అన్ని వయసుల వారు ఈ లేఖా రచనలో పాల్గొనవచ్చునని, రచనలు తెలుగు/ ఇంగ్లీషు హిందీ భాష లలో 2024 డిశంబరు 14వ తేదీ లోగా పంపవచ్చునని అప్పారావు పేర్కొన్నారు.



ఎస్.ఎఫ్.ఐ కృష్ణాజిల్లా అధ్యక్షులు ఈ ప్రేమ్ కుమార్ తండ్రి ఈదుల శ్రీనివాసరావు అనారోగ్యంతో సోమవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. మంగళ వారం ఈదుల శ్రీనివాసరావు పార్థివదేహానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్, ఎస్ఎఫ్ఐ కృష్ణ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం, జిల్లా ఉపాధ్యక్షుడు సలీమ్ మరియు జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర నివాళులు అర్పించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కృష్ణాజిల్లా కమిటీ నుండి వారీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

-గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :

# ఘనంగా మహిళా దినోత్సవం..







**గుడివాడ,నవంబర్ 19 (వార్తాప్రభ) :** ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములలో భాగంగా మహిళా దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా ఏరియా హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ సుగుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మహిళలకు గర్భాశయ క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పించారు. తొమ్మిది సంవత్సరముల నుండి 45 సంవత్సరముల వరకు ఈ వ్యాధి సోకకుండా నివారణ చర్యలు తీసుకుని అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మరో విశిష్ట అతిథిగా రచయిత పుట్టి నాగలక్ష్మి, చోడవరపు రూపా మరియు స్వర్ణలత మేడం, గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, డిఆర్పీ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మహిళలకు రంగవల్లుల పోటీలు మరియు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు.

**రాజేంద్రనగర్ గ్రంథాలయం నందు.. :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు శాఖా గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలు వై సరోజినీ, ఉపాధ్యాయులు మరియు గ్రంథాలయ నిర్వాహుకురాలు పి. శాంతి తదితరులు పాల్గొన్నారు.

**చౌటపల్లి గ్రంథాలయం నందు.. :** 57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చౌటపల్లి శాఖ గ్రంథాలయంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలు వేసి గౌరవ వందనం పాటించటమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెలగలేటి రమ్య, అట్లూరి రమాదేవి, సింగర ప్రియాంక, రుక్మిణి, గ్రంథాలయ నిర్వాహకులు జి రత్న చంద్ర మరియు స్వీపర్ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**దస్తావేజులు పోయినవి**

విజయవాడ అర్బన్, సత్యనారాయణపురం, శ్రీనగర్ కాలనీ, 3వ లైను, ఎస్ఆర్‌డబ్ల్యుఎ.347, డోరు నెం.21-10/3-95ఎ కాపురస్తురాలు (లేటు) నీలాద్రి పెద్దిరాజు గారి భార్య నీలాద్రి అంజని అను నేను నా పేరిట విజయవాడ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, దస్తావేజు నెం.3306/1957, 1243/1963రుగా రిజిష్ట్రీ కాబడిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజులను జిరాక్సు కాపీలు తీయించుకొనుటకు సత్యనారాయణపురం నుండి గాంధీనగర్‌కు వస్తున్న సందర్భంలో పింక్ కలర్ క్లాత్ బ్యాగ్‌లో ఉన్న ఒరిజినల్ దస్తావేజులు జారిపడిపోయినది. పరిసర ప్రాంతంలో వెదకిననూ యిప్పటి వరకు దొరకలేదు. కావున సదరు దస్తావేజును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు, లావాదేవీలు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ దస్తావేజులు దొరికిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని తెలియజేయడమైనది. సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయు చున్నాను.

సెల్ నెం.9848317070

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188